హైదరాబాద్ వార్త



# సిట్టింగ్‌లకే పట్టం

హైదరాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త : గ్రేటర్ పరిదిలోని సిట్టింగ్‌లను గెలుపు దేవత మళ్లీ కరుణించింది. సగం స్థానాల్లో మళ్లీ వీరికే ఓటర్లు పట్టం కట్టారు. ఇందులో కొందరు పార్టీ మారినా మళ్లీ విజయాన్ని ఒడిసి పట్టారు. గ్రేటర్ పరిధిలోని మొత్తం 24 అసెంబ్లీ స్థానాలున్నాయి. వీటిలోని 16 స్థానాల్లో సిట్టింగ్‌లే విజేతలుగా నిలిచారు. ఎంఐఎం తన మ్యాజిక్ ఫిగర్ 7తో ఈసారి కూడా సరిపెట్టుకుంది. ఒక బిజెపి ఒక్క స్థానానికే పరిమితమైంది. బిఆర్ఎస్ నుంచి విజేతలుగా నిలిచినవారిలో సనత్‌నగర్ నుంచి తలసాని శ్రీనివాస్‌యాదవ్, సికింద్రాబాద్ నుంచి టి.పద్మారావు గౌడ్, జూబ్లిహిల్స్ నుంచి మాగంటి గోపినాథ్, గోషామహల్ నుంచి రాజాసింగ్, అంబర్‌పేట నుండి కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ నుండి ముఠా గోపాల్, శేరిలింగంపల్లి నుండి అరికెపూడి గాంధీ, కూకట్‌పల్లి నుండి మాధవరం కృష్ణారావు, ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, రాజేంద్రనగర్ నుండి ప్రకాశ్‌గౌడ్, కుత్బుల్లాపూర్ నుండి కె.పి.వివేకానంద గౌడ్, ఎల్బీనగర్ నుండి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మహేశ్వరం నుండి సబితా ఇంద్రారెడ్డి, పటాన్‌చెరువు గూడెం మహిపాల్‌రెడ్డి, మలక్‌పేట నుండి అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, చంద్రాయణగుట్ట నుండి అక్బరుద్దీన్ ఒవైసీ, కార్వాన్ నుండి కౌసర్ మొహిద్దీన్ విజయం సాధించారు.

**మళ్లీ గెలిచిన సిట్టింగ్‌లు వీరే..**

| నియోజకవర్గం | ఎమ్మెల్యే |
|---|---|
| సనత్‌నగర్ | తలసాని శ్రీనివాస్‌యాదవ్(బిఆర్ఎస్) |
| సికింద్రాబాద్ | టి.పద్మారావుగౌడ్ (బిఆర్ఎస్) |
| జూబ్లిహిల్స్ | మాగంటి గోపినాథ్ (బిఆర్ఎస్) |
| గోషామహల్ | రాజాసింగ్ (బిజెపి) |
| అంబర్‌పేట | కాలేరు వెంకటేష్ (బిఆర్ఎస్) |
| ముషీరాబాద్ | ముఠా గోపాల్ (బిఆర్ఎస్) |
| శేరిలింగంపల్లి | అరికెపూడి గాంధీ (బిఆర్ఎస్) |
| కూకట్‌పల్లి | మాధవరం కృష్ణారావు (బిఆర్ఎస్) |
| ఖైరతాబాద్ | దానం నాగేందర్ (బిఆర్ఎస్) |
| రాజేంద్రనగర్ | ప్రకాశ్‌గౌడ్ (బిఆర్ఎస్) |
| కుత్బుల్లాపూర్ | కె.పి.వివేకానంద గౌడ్ (బిఆర్ఎస్) |
| ఎల్బీనగర్ | దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి (బిఆర్ఎస్) |
| మహేశ్వరం | సబితా ఇంద్రారెడ్డి (బిఆర్ఎస్) |
| పటాన్‌చెరువు | గూడెం మహిపాల్‌రెడ్డి (బిఆర్ఎస్) |
| మలక్‌పేట | అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల (ఎంఐఎం) |
| చంద్రాయణగుట్ట | అక్బరుద్దీన్ ఒవైసీ (ఎంఐఎం) |
| యాకుత్‌పుర | జాఫర్ హుస్సేన్ మేరాజ్ (ఎంఐఎం) |
| కార్వాన్ | కౌసర్ మొహియుద్దీన్ (ఎంఐఎం) |

**తొలిసారి అసెంబ్లీకి...** అసెంబ్లీలో 'అధ్యక్షా' అనాలని కలగనే రాజకీయ నాయకులెందరో? కానీ. ఈ అదృష్టం అందరికీ రాదుగా! ప్రస్తుత అసెంబ్లీకి గ్రేటర్ నుంచి ఐదుగురు కొత్త ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. చార్మినార్ నుంచి మొదటిసారిగా ఎంఐఎం అభ్యర్థిగా పోటీచేసిన మీర్ జుల్ఫీకర్ అలీ, బహదూర్‌పురా నుంచి మహ్మద్ ముబీన్, ఉప్పల్ నుంచి బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన బండారి లక్ష్మారెడ్డిలు మొదటిసారి పోటీచేసి విజయం సాధించారు. అలాగే కంటోన్మెంట్ నుంచి జి.లాస్యనందిత బిఆర్ఎస్ పార్టీ నుంచి మొదటి సారి పోటీచేసి విజయం సాధించారు. మల్కాజ్‌గిరి నుంచి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపొందారు. ఆయన బిఆర్ఎస్ నుంచి పోటీ చేశారు. నాంపల్లి సెగ్మెంట్ నుంచి మహ్మద్ మాజిద్ హుస్సేన్ విజయం సాధించారు. ఎంఐఎం పార్టీ నుంచి ఆయన పోటీచేసి విజయం సాధించారు.

| | |
|---|---|
| చార్మినార్ | మీర్ జుల్ఫీకర్ అలీ (ఎంఐఎం) |
| బహదూర్‌పురా | మహ్మద్ ముబీన్ (ఎంఐఎం) |
| నాంపల్లి | మహ్మద్ మాజిద్ హుస్సేన్ (ఎంఐఎం) |
| మల్కాజ్‌గిరి | మర్రి రాజశేఖర్‌రెడ్డి (బిఆర్ఎస్) |
| కంటోన్మెంట్ | లాస్యనందిత (బిఆర్ఎస్) |
| ఉప్పల్ | బండారి లక్ష్మారెడ్డి (బిఆర్ఎస్) |

## అడ్డగుట్టలో బీఆర్ఎస్ సంబరాలు



సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

అడ్డగుట్ట, డిసెంబర్ 3 ప్రభాతవార్త: సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా పద్మారావు గౌడ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో అడ్డగుట్ట, తుకారంగేట్, శాంతినగర్ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యాకర్తలు పెద్దయెత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని జై తెలంగాణ నినాదాలు చేశారు. అనంతరం కార్పొరేటర్‌తో కలిసి పార్టీ నాయకులు, కార్యాకర్తలు అధిక సంఖ్యలో అడ్డగుట్ట నుండి ర్యాలీగా బయల్దేరి పద్మారావు గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## తన గెలుపు సికింద్రాబాద్ నియోజక వర్గం ప్రజలది: పద్మారావుగౌడ్

**తార్నాక..** తనను హాట్రిక్‌గా మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించిన సికింద్రాబాద్ నియోజక వర్గం ప్రజలకు రుణపడిఉంటానని తన గెలుపు నియోజక వర్గం ప్రజలదని సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగిన ఎన్నికల కౌంటింగ్ సెంటర్ వద్ద పద్మారావుగౌడ్ వచ్చారు. గెలుపొందిన వెంటనే నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు చెప్పారు. గులాబి రంగులు చల్లుతూ ఓపెన్ టాప్ జీప్‌లో ఆయనను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తాను చేసిన అభి వృద్ధి, సంక్షేమం తోనే ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాసూరి సునిత, నాయకులు శ్రీనివాస్ గౌడ్, గుండెల్లి మధుకర్, జింకల మల్లేష్, పద్మారావు గౌడ్ తనయులు త్రినేత్ర గౌడ్, కిషోర్ గౌడ్, రామేశ్వర్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మధుర గాయకుడు ఘంటసాల శతాబ్దిక జయంతి

చిక్కడపల్లి, డిసెంబరు 3 ప్రభాతవార్త: ప్రముఖ సినీసంగీత సంస్థ సుబ్బు మ్యూజిక్ అకాడమి అధినేత శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు శతాబ్దిక జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. 4న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 'భలే మంచి రోజు' పేరిట ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు 12 గంటల పాటు నిరాటంకంగా శ్రీధరం రామసుబ్రహ్మణ్యం సారథ్యంలో ప్రముఖ గాయనీ గాయకులు సుమారు 100 పాటలు ఆలపించి ఘంటసాలకు 'స్వరనీరాజనం' అర్పిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల నటుడు, గాయకుడు కొమరవోలు శ్రీనివాసరావుకు 'ఘంటసాల స్మారక జీవిత సాఫల్య పురస్కారం'ను ముఖ్యఅతిథిగా హాజరయ్యే ప్రముఖ సంగీత దర్శకుడు మాధవపెద్దిసురేశ్ అందిస్తారన్నారు.

# కారు జోరు.. కమలం బేజారు

## గ్రేటర్‌లో చతికిల పడ్డ కాంగ్రెస్.. ఒక్కసీటు సాధించలేకపోయిన హస్తం పార్టీ

**బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఒక్కడే గెలుపు**

**తనస్థానాలను పదిలపరచుకున్న ఎంఐఎం**

హైదరాబాద్, డిసెంబరు 3,ప్రభాతవార్త: రాష్ట్రంలోని మెజార్టీ స్థానాల్లో ఓడిన బిఆర్ఎస్.. గ్రేటర్ పరిధిలో తన పట్టునిలపుకుంది. జిహెచ్‌ఎంపి పరిధిలోని 24 స్థానాలకు గానూ 16స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా ..మిగతా 8 స్థానాల్లో 7ఎంఐఎం, బిజెపి 1స్థానం గెలుచుకుంది. దీంతో గ్రేటర్‌లో కారు జోరుకు కమలం బేజారుకాగా.. హస్తం పార్టీ చతికిల పడింది. రాష్ట్రంలో ఏపార్టీ అధికారంలోకి వచ్చినా నగరంలో బిజెపి ఎంతోకొంత పట్టు నిలుపుకు బిజెపి ఈసారి తన సత్తాచాటలేకపోయింది. 2014ఎన్నికల్లో ఖైరతాబాద్, ముషీరాబాద్, గోషామహాల్, ఉప్పల్, అంబర్‌పేట్ స్థానాల్లో గెలిచింది. ఆతర్వాత 2018 ఎన్నికల్లో కేవలం ఒకే ఒక స్థానంకు పరిమితమైంది. ఆతర్వాత మళ్ళీపుంజుకుని సీన్‌రిపీట్ చేస్తామని భావించింది.పలు సర్వేలు కూడా బిజెపికి 10 నుంచి 12స్థానాలు రావచ్చని అంచనా వేశాయి. ఈఎన్నికల్లో బిజెపి రాష్ట్ర నేతలు అనూహ్యంగా పోటీ నుంచి తప్పుకోగా గోషామహాల్ నుంచి పోటీ చేసిన రాజాసింగ్ ఒక్కడే గెలుపొందాడు. అంబర్‌పేట్ నుంచి కిషన్‌రెడ్డి స్థానంలో మాజీ మంత్రి కృష్ణయాదవ్, ముషీరాబాద్‌లో లక్ష్మణ్ స్థానంలో పూస రాజులు పోటీ చేయగా ఉప్పల్‌నుంచి ఎన్వీఎస్ ప్రభాకర్, ఖైరతాబాద్ నుంచి చింతల రామచంద్రారెడ్డి పోటీ చేసి ఓడిపోయారు.

వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో గణనీయంగా ఓటుబ్యాంకు పెంచుకోవాలని బిజెపి భావించింది. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్‌లోనే బిజెపి బలంగా ఉంది. ఈ నేపథ్యంలో నగరంపైనే బిజెపి అగ్రనేతలు ఫోకస్ చేశారు. ఈనేపథ్యంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షాతోపాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు రంగంలోకి దిగారు. వీరంతా విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు మోడీ, అమిత్‌షాలు రోడ్‌షోలు నిర్వహించారు. అయినప్పటికీ ఆపార్టీకి రక్షణ రేఖ గీయలేకపోయారు. హిందూ ఓట్లను ఒక్కతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. గ్రేటర్ హైదరాబాద్‌లోనే కాదు రాష్ట్రా వ్యాప్తంగానూ అంతగా ప్రభావం చూపలేదు.

**ఎంఐఎం 7స్థానాలు పదిలం..** రాష్ట్రంలో కాంగ్రెస్, గ్రేటర్‌లో మెజార్టీ స్థానాల్లో బిఆర్ఎస్ గెలుపొందగా పాతబస్తీలోని తమ సిట్టింగ్ స్థానాలను ఎంఐఎం పదిలపరుచుకుంది. ఈసారి మొత్తం 9స్థానాల్లో పోటీ చేయగా ఏడింటిని గెలుపొందింది. మలక్‌పేట్, నాంపల్లి, కార్వాన్, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, బహదూర్‌పురాలో విజయం సాధించింది. రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్‌లో అభ్యర్థులను నిలిపినప్పటికీ అక్కడ సత్తా చాటలేకపోయింది. అయితే నాంపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్ నుంచి ఎంఐఎంకు గట్టిపోటీ ఎదురైంది.

## లష్కర్‌లో బిఆర్ఎస్ విజయం

### 45.318 మెజారిటీతో పద్మారావుగౌడ్ విజయం



పద్మారావుగౌడ్‌ను గజమాలతో ఊరేగిస్తున్న బీఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తున్నా బీఆర్ఎస్ నుండి సికింద్రాబాద్ నియోజకవర్గంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. నిత్యం ప్రజలల్లోనే ఉండే పద్మారావు గౌడ్ గతంలో తన మెజారిటీకి తగ్గకుండా మూడవసారి విజయం సాధించి సికింద్రాబాద్ నియోజకవర్గంలో హ్యాట్రిక్ కొట్టారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయింది మొదలు హ్యాట్రిక్ సాధిస్తానని, సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలపై నమ్మకాన్ని కేమాత్రం పోగొట్టుకోకుండా హ్యాట్రిక్‌తో పాటు మెజారిటీపై కూడా గట్టి నమ్మకాన్ని పెట్టుకున్నారు. అనుకున్నట్లుగానే హ్యాట్రిక్ కొట్టడంతో పాటు గత ఎన్నికల్లో తెచ్చుకున్న మెజారిటీనే మళ్లి సాధించారు. కౌంటింగ్ ప్రారంభం అయినప్ప మొదటి రౌండ్ నుండి చివరి వరకు ఆధిక్యత తగ్గకుండానే చివరికి 45వేల 318 మెజారిటీ సాధించారు. 2018 జరిగిన ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి 45వేల 470 మెజారిటీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో తన గత మెజారిటీకి కేవలం 152 ఓట్లు మాత్రమే తగ్గాయి.

**సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ నేతలు...**

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సికింద్రాబాద్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో విజయం సాధించడంతో బీఆర్ఎస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగి కౌంటింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ నేతలు భారీ గజమాలను పద్మారావుకు అలంకరించారు. ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు.

## నాంపల్లిలో మజ్లిస్ విజయం

ప్రభాతవార్త, అబిడ్స్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం వెలువడిన ఓట్ల లెక్కింపులో నాంపల్లి నియోజకవర్గం మజ్లీస్ శాసనసభ్యులుగా మాజీద్‌హుస్సేనీ ఘన విజయం సాధించారు. నాంపల్లి నియోజకవర్గంలో మజ్లీస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటాపోటి జరిగింది. ఎట్టకేలకు మజ్లీస్ అభ్యర్థి మాజీద్‌హుస్సేన్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్‌పై విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి అటు మజ్లీస్, ఇటు కాంగ్రెస్ పార్టీ తన అధిక్యతను ప్రదర్శించారు. చివరి మూడు రౌండ్లలో ఉత్కంఠ నెలకొంది. మజ్లీస్ అభ్యర్థి మాజీద్ హుస్సేన్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్‌పై 4274 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## మధుయాష్కి ఓటమి వెనక..

**తగినంత సమయం లేకపోవడమేనా..?**

**స్థానికంగా ఉండడనే విస్తృత ప్రచారం**

**చేయడంలో టిఆర్ఎస్ వర్గాలు సఫలీకృతమవ్వడం**

సైదాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రముఖుల్లో ఒకరైన మధుయాష్కి ఎల్‌బినగర్‌లో ఓటమి పాలయ్యారు. రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించినా ఎల్‌బినగర్‌లో మాత్రం కాంగ్రెస్ మూడవ స్థానా నికే పరిమితమయింది. రాహుల్‌గాంధీకి అత్యంత సన్నిహి తుడుగా పేరున్న మధుయాష్కి ఓటమికి అనేక కారణాలు ఉన్నా యి. మధుయాష్కి గెలిచినా స్థానికంగా ఉండరనే ప్రచారాన్ని బిఆర్ఎస్, బిజెపిలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాయి. గతంలో స్థానికేతరుడైన ఆర్.కృష్ణయ్య ఎల్‌బినగర్‌లో గెలిచి స్థానికంగా ఉండక పోవడం వల్ల ఎదురైన ఇబ్బందులను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో వారు సఫలీకృతులయ్యారు. బిఆర్ఎస్ తమ అభ్యర్థులను అన్ని పార్టీల కంటే ముందే ప్రకటించడం, ప్రజల్లోకి వెళ్లడానికి కావాల్సినంత సయమం ఆ పార్టీ అభ్యర్థికి లభించడం కూడా ఇక్కడ బిఆర్ఎస్ విజయానికి ఒక కారణంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కి నియోజకవర్గమంతా ప్రచారం చేసినప్పటికీ క్షేత్ర స్థాయిలో తగినంత ప్రచారం చేయకపోవడం, నియోజకవర్గంలోని హయత్‌నగర్ ఆయన స్వగ్రామం అయినప్పటికీ ప్రస్తుతం నియోజకవర్గం ఓటర్లకు కొత్త వ్యక్తి కావడం, క్షేత్ర స్థాయిలో ఓటర్ల దగ్గరకు వెళ్లక పోవడం ఓటమికి కారణాలయ్యాయని చెప్పవచ్చు. మదుయాష్కి మనుషులమని వచ్చిన వారు నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అయితే స్థానిక కాంగ్రెస్ నాయకులను వారు సమన్వయం చేసుకోక పోవడంతో, స్థానిక నేతలు కొంత అసంతృప్తికి గురయ్యారు. ఫలితాలు వెలువడిన ఆదివారం రోజు కూడా ఎల్‌బినగర్‌కు చెందిన పలు కాంగ్రెస్ వాట్సాప్ గ్రూపుల్లో ఇదే విషయమై పోస్టులు కనిపించాయి. నియోజకవర్గంలో అభ్యర్థి గెలుపు ఓటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్న సెటిలర్లు ఈ సారి కాంగ్రెస్‌ను ఆదరించలేదని ఫలితం వెల్లడిస్తుంది.

## భారీ మెజారిటీ అందించిన అంబర్‌పేట ప్రజలకు కృతజ్ఞతలు

### ఎమ్మెల్యేగా గెలుపొందిన కాలేరు వెంకటేశ్

హైదరాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గం ప్రజలు భారీ మెజారిటీతో తనను రెండవసారి గెలిపించారని, వారికి రుణపడి ఉంటానని ఎమ్మెల్యేగా గెలుపొందిన కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం బర్కత్‌పూరలో రెడ్డి కళాశాలలో ఆర్‌వో నుంచి ధృవీకరణ పత్రాన్ని అందుకున్న అనంతరం సతీమణి మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ, కుమారుడఉ మణికంత, కుమార్తె డాక్టర్ దీప్తితో కలిసి మాట్లాడారు. ప్రజలు అందదించిన సహకారాన్ని ఎప్పటికీ మరచిపోనని, వారిసమస్యలను పరిష్కరించి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు భారీ మెజారిటీని అందించాయని, అన్నివర్గాల ప్రజలు ఓటు వేసి అండగా నిలిచారని, నిరంతరం ప్రజలకు అందుబాటఉలో ఉంటూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తన విజయానికి సహకరించిన కార్పొరేటర్‌లకు, నాయకులకు కృతజ్ఞుతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, విజయకుమార్‌గౌడ్, పద్మవెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు బి.వెంకటరెడ్డి, కె.పద్మావతి డీపీ.రెడ్డి, బిఆర్ఎస్ నేతలు పులిజాల గెల్వయ్య, ఎనుమల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తన గెలుపు సనత్ నగర్ నియోజకవర్గ ప్రజల విజయం

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట, డిసెంబర్ 3 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గంలో తాను గెలిచా నన్నా ఆనందం కంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రాలేక పోతుందనే బాధ అధికంగా ఉందని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలోని కాలేజ్ ఆఫ్‌కామర్స్ కళాశాల వద్ద నిర్వహించిన ఓట్ల లెక్కింపు అనంతరం తలసాని మీడియాతో మాట్లాడుతూ తాను బారీ మెజార్టీతో విజయం సాధించినందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు కౌంటింగ్ కేంద్రం వద్దకు పెద్ద ఎత్తున నసంబరాలు నిర్వహించారు. ప్రజా తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ప్రజలు మాకిచ్చిన ప్రతిపక్ష పాత్రను సమర్ధవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలకు మేలు జరిగే విధంగా తమ కార్యాసాధన ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు అందజేస్తారని ఆశిస్తున్నామన్నారు. అధికారంలోకి రాబోతున్న కాంగ్రెస్‌కు పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలలో జరగని అభివృద్ధి సిఎం కేసిఆర్ నాయకత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాలలో అభివృద్ధి జరిగిందన్నారు. బారీ మెజార్టీతో 3వ సారి (హాట్రిక్) ఎమ్మెల్యేగా గెలిపించిన సనత్ నగర్ నియోజకవర్గం ప్రజలకు అభినందనలు తెలియజేశారు.

**భారీ మెజారిటీతో తలసాని శ్రీనివాస్ యాదవ్ విజయం**

అసెంబ్లీ ఎన్నికల్లో సనత్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మూడోసారి హ్యాట్రిక్ సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 41.827 మెజార్టితో బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్‌రెడ్డిపై గెలుపొంది నియోజకవర్గంలో రికార్డు సృష్టించారు. శ్రీనివాస్ యాదవ్ మొదటి నుంచి అభివృద్ధి మంత్రాన్నే నమ్మకున్నారు. సనత్ నగర్ నియోజకవర్గంలో 2014లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి మర్రి శశిధర్‌రెడ్డిపై 27వేల మెజార్టితో టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2018లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కూన వెంకటేష్ గౌడ్‌పై 30వేల 651 ఓట్ల మెజార్టితో గెలుపొందారు. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో మూడోసారి హ్యాట్రక్ సాధించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుండి మంత్రి తలసాని కాంగ్రెస్ నుండి కోట నీలిమ, బీజేపీ నుండి మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి పోటీ పడ్డారు. మర్రి స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండరని ప్రజల్లో నాటుకు పోయింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ బలంగా ఉండటం, కాంగ్రెస్‌కు రాష్ట్రంలో అనుకూల పవనాలు వీస్తున్నా తలసాని శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గంలో జరిపిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలలో భాగమైన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తన సొంత నిధులతో పలు సేవాల కార్యాక్రమాలను ఓటర్లు గుర్తించడం వల్లే తలసాని విజయం సాధ్యమైందని పరిశీలకులు చెబుతున్నారు.




ఎమ్మెల్యేగా గెలుపొందడంతో అధికారికంగా సర్టిఫికెట్ తీసుకుంటున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

## ఓడినా.. గెలిచినా.. ఒకరికి ఒకరం!

### విజయానికి అభినందన.. ఓటమికి ఓదార్పు!



కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన లాస్యకు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల



రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ లింగ్విస్టిక్ సెల్ కో కన్వీనర్ పురుషోత్తం గుప్త పటేల్ మార్కెట్‌లో మిఠాయిలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## పాతబస్తీలో సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, డిసెంబరు 3 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘన విజయం సాధించటంతో పాతబస్తీలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున మిఠాయిలు పంపిణీ చేయటంతో పాటు టపాకాయలు పేల్చారు. ఘాన్సీ బజార్ డివిజన్‌కు చెందిన టిపిసిసి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ లింగ్విస్టిక్ సెల్ కో కన్వీనర్ పురుషోత్తం గుప్తా ఆధ్వర్యంలో పటేల్ మార్కెల్‌లో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర ంగా టిపిసిసి కార్యదర్శి పురుషోత్తం గుప్త మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండ అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లలిత అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. లాల్‌దర్వాజ చౌరస్తా వద్ద పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా సంబురాలు జరుపుకున్నారు.

## ప్రగతి నగర్‌లోని మిథిలనగర్ కమాన్ వద్ద కారు బీభత్సం



కారు బీభత్సంలో గాయపడ్డ వ్యక్తి

కొంపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త : ప్రగతి నగర్‌లోని మిథిల నగర్ కమాన్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. డ్రైవర్ అతిగా మద్యం సేవించి కారు నడపడంతో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు తెలిసింది. బైక్‌పై వెళుతున్న ఇద్దరినీ వేగంగా ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయలు కాగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణలోని అన్నివర్గాలు కలిసి అందించిన విజయమిది

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిడవర్తి గణేష్**

నాంపల్లి, డిసెంబరు 3 ప్రభాతవార్త : తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు కలిసి కాంగ్రెస్‌కు విజయాన్ని అందించి అధికారం అప్పజెప్పడం ప్రజాస్వామ్యానికి సంకేతమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిడవర్తి గణేష్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక చర్యలతోపాటు నిరుద్యోగం, సంక్షేమ పథకాలు, ఆకాంక్షలు నీరుకారడం, ఎన్నో కష్టాలు అనుభవించడం వంటి ఎన్నో అంశాలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించాయని, దీంతో వారిలో వ్యతిరేకత, తీవ్ర అసంతృప్తి పెరిగి కాంగ్రెస్‌కు అధికారాన్ని అంటగట్టారన్నారు. పీసిసి అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి సారథ్యంలో పార్టీపరంగా ఎన్నో ప్రజా ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలకు ప్రజలు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవీ స్వీకరించిన తర్వాత తప్పకుండా అమలు చేస్తారని గణేష్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి, ప్రచార సభల్లో పాల్గొని పార్టీశ్రేణులను, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి పార్టీ గెలవడంలో అత్యంత కీలకపాత్ర పోషించిన రేవంత్‌రెడ్డిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీమీద విశ్వాసంతో ఓట్లువేసిన ఓటర్లకు పి.గణేష్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా..

### సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్



కంటోన్మెంట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలు తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల తీర్పుకు తాను స్వాగతిస్తు న్నామన్నారు. ఎన్నికల్లో తాను పరాజయం అయినప్పటికి ప్రజల మధ్య ఎల్లప్పుడు ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలుకు చిత్త శుద్ధితో కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తామన్నారు.

## ప్రజా తీర్పును అంఘీకరిస్తున్నా..

### కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి శ్రీగణేష్



కంటోన్మెంట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికలో కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికలో తన గెలుపు కోసం బిజెపి కార్యకర్తలు, నాయకులు సహాయ సహకారాలు అందించిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిజెపి అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఎన్నికల్లో ఓటర్ల తీర్పును తాను అంఘీకరిసు_న్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో తాను పరాజయం అయినప్పటికి కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

## కెసిఆర్ ఆహం, పోగరుతోనే ఓటమి

### జి.కరుణాకర్‌రెడ్డి ఆరోపణ

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త:బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ బలుపు, అహం, పోగరు వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సార్లు పదవి చేపట్టిన కెసిఆర్ ప్రజలను, నాయకులను పూర్తిగా విస్మరించి నియంతలా వ్యవహరించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఏలాంటి హామీలు ఇవ్వకపోయినా అధికారంలోకి వచ్చే పరిస్థితి కల్పించారని ఆయన తెలిపారు. కెసిఆర్ బాటలోనే ప్రజలకు, నాయకులకు అందుబాటులో లేకుండా సామాజిక న్యాయం మీద ఆధారపడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన వైఖరిని మార్చుకుని వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి తరహాలో ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక శాతం రెడ్లు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి గెలవడం హర్షించదగ్గ విషయమన్నారు. రెడ్ల నాయకత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించారనే దానికి ఇదే నిదర్శనమన్నారు.

## వీరవల్లి శంకర్ ఘన విజయం పట్ల హర్షం

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త: షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరవల్లి శంకర్ ఘన విజయం సాధించడం పట్ల తెలంగాణ రజకాభివృద్ధి సంస్థ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సీమల శంకర్, జంటనగరాల రజక సంఘం నాయకులు నర్సింహ్మా, హరినాథ్, నర్సింగ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. తరతరాలుగా వెనుకబడి ఉన్న రజక కులాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఎంబిసి కులాలకు చెందిన వీరవల్లి శంకర్‌కు షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇచ్చి గెలిపించినందుకు ఎఐసిసి నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎస్‌పిఐ



గన్‌పార్కులో విజయోత్సవాలు నిర్వహిస్తున్న ఎస్‌పిఐ కార్యకర్తలు

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభావార్త: తెలంగాణ రాష్ట్ర శాసన సభ జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, విజయం సాధించిన అభ్యర్థులకు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం గన్‌పార్కులో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎస్‌పిఐ ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తమ పార్టీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ప్రకటించిదని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు



చార్మినార్,డిసెంబరు 3 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఆదివారం ఘాన్సీ బజార్‌కు చెందిన టిపిసిసి కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం గాంధీభవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.పలువురు నాయకులు పాల్గొన్నారు.కాగా చార్మినార్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంపిణీ చేసి టపాకాయలు పేల్చారు.

## గోషామహల్‌లో తారుమారైన బిఆర్ఎస్ అంచనాలు

గోషామహల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గోషామహల్ నియోజకవర్గంలోని బరిలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి నందకిషోర్‌వ్యాస్ నాయకులు, కార్యకర్తల అంచనాలు తారుమారు అయ్యాయి. 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో52 శాతంపోలింగ్ జరుగగా, 2018 జరిగిన ఎన్నికల పోలింగ్ మాత్రం దాదాపు 60 శాతం పోలింగ్ జరిగింది. 2023 నవంబర్ 30 జరిగిన ఎన్నికల్లో అధిక శాతం గెలుపుపైధీమా వ్యక్తంచేసిన నందకిషోర్‌వ్యాస్‌కు నిరాశ ఎదురైంది. బిజెపి అభ్యర్ధిగా 2014, 2018, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా రాజాసింగ్ లోథా హ్యాట్రిక్ విజయం సాధించారు. ఓటింగ్‌పై లెక్కలు, కూడికలు, తీసేవేతలతో బిఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గంలోని నంద్‌కిషోర్‌వ్యాస్ ఓటమికి షాక్ గురయ్యారు. గెలుపు నల్లేరుపై నడక అనే విధంగా విజయం సాధిస్తానని అనుకున్నారు. కాని అందుకు విరుద్ధంగా ఫలితం రావడంతో మల్లగుల్లాలు పడుతున్నాడు. బిఆర్ఎస్‌కు దత్తాత్రేయనగర్, జాంబాగ్ డివిజన్ల నుంచి బిఆర్ఎస్ అభ్యర్థికి అధిక్యత రాగా, మిగతా మంగళ్‌హాట్, గోషామహల్, బేగంబజార్, గన్‌ఫౌండ్రి డివిజన్‌లల్లో బిజెపికి 17 రౌండ్లల్లో 14 రౌండ్‌లల్లో అధిక్యత ప్రదర్శించి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ ఆశించిన విధంగా ఓట్లు సాధించలేదు. కేవలం 6వేలపై చిలుకు ఓట్లు సాధించి డిపాజిట్ కోల్పోయింది. మంగళ్‌హాట్, బేగంబజార్, గోషామహల్, గన్‌ఫౌండ్రి డివిజన్‌లల్లో బిఆర్ఎస్ ఆశించిన విధంగా ఓట్లు సాధించలేదు. అందుకు సాధించిన ఓట్లే నిదర్శమని తెలుస్తుంది. ఓటింగ్ సరళిని బట్టితెలుస్తుంది. బేగంబజార్ డివిజన్‌లోని ఇందిరానగర్, మ్యాజిరియాక్యాంపు బస్తీలలో మైనార్టీలు అధికంగా ఉన్నారు. ఇక్కడ కాంగ్రెస్, టిఆర్ఎస్‌కు చెరి సగం ఓట్లు పోలైనట్లు తెలుస్తుంది. గోషామహల్ డివిజన్‌లో రజాక్ పురా, దత్తాత్రేయనగర్, జాంబాగ్, బోగ్గులకుంట, చుడీబజార్, బస్తీలలో కూడా మైనార్టీలు బిఆర్ఎస్‌కు ఓట్లువేసినట్లు తెలిసింది. ఇందిరానగర్, దేవినగర్, అంబేద్కర్‌నగర్, మొగరంబస్తీ, అశోక్‌బజార్, గౌలివాడ బస్తీలలో బిజెపికి అధికంగా ఓట్లుపోలైనట్లు కనిపిస్తుంది.

అత్యధికంగా దళితులు ఉండటం మూలంగా రిజర్వేషన్ పోరాట సమితి అద్యక్షులు మంద కృష్ణమాదిగ పిలుపు నివ్వడంతో ఏక పక్షంగా బిజెపికి ఓటు వేసినట్లు చెబుతున్నారు. బిజెపికి యువత ఆకర్షితుల య్యా రు. ఫించన్లు, ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పొందిన లబ్దిదారులు బిఆర్ఎస్‌కు ఓటువేసినట్లు చెబుతున్నారు. బిఆర్ ఎస్‌కు అంతర్గత విభేదాలతోపాటు ఓట్లు గల్లంతుకూడా నష్టం కలిగించాయి. బిజెపికి వ్యాపారులు, మార్వాడి కులస్థులు బిఆర్ ఎస్‌కు ఓటువేసినట్లు ప్రచారం జరుగుతుంది. అపార్ట్‌మెంట్‌లో ఉన్నవారంత బిఆర్ఎస్ వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తుంది. గోషామహల్ నియోజకవర్గంలో ముచ్చట మూడవసారి బిజెపి అభ్యర్థి రాజాసింగ్ విజయం సాధించారు.

## కార్వాన్‌లో మజ్లిస్ విజయకేతనం.. హ్యాట్రిక్ సాధించిన కౌసర్

**- మజ్లిస్‌కు 41,986 మెజార్టీ**

**- రెండవ స్థానానికి పరిమితమైన బిజెపి**





నియామక పత్రాన్ని అందుకుంటున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

మెహిదీపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త : కార్వాన్ సెగ్మెంట్‌లో మజ్లిస్ విజయకేతనం ఎగురవేసింది. ఎమ్మెల్యేగా కౌసర్ మోహియుద్దీన్ హ్యాట్రిక్ సాధించడంతో ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ నెలకొంది. గత ఎన్నికల్లో మాదిరిగానే ఎంఐఎం, బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన పార్టీలకు చెందిన నలుగురు అభ్యర్థులు పోటీపడగా స్థానాలను మాత్రం పదిలంగానే కొనసాగించి ఓటు బ్యాంకును మాత్రం పెంచుకున్నారు. ఎంఐఎం అభ్యర్థి గెలుపును సాధించినా..గతంలో కంటే తక్కువ మెజార్టీకే పరిమితమైనారు. ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్‌కు 83,388 ఓట్లు రాగా, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్‌కు 41,402 ఓట్లు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణకు 29,194 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్‌కు 18,160 ఓట్లు వచ్చాయి. ఎంఐఎం అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్ 41,986 ఓట్ల మెజార్టీతో బిజెపి అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్‌పై విజయ కేతనం ఎగురవేశారు.

**కార్వాన్ ప్రజలకు రుణపడి ఉంటా - ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్.** కార్వాన్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కౌసర్ మోహిద్దీన్ తెలిపారు. ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే తనను హ్యాట్రిక్ దిశగా నడిపించాయన్నారు. మజ్లిస్ పార్టీ వెంటే కార్వాన్ ప్రజలు ఉన్నారని, వారి అభివృద్ధే ప్రధాన లక్ష్యమన్నారు. కుల, మతాలకు అతీతంగా రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. తనకు మూడవ సారి అవకాశం కల్పించిన మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి, ఎన్నికల్లో తన గెలుపుకోసం కృషి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముషీరాబాద్‌లో మరోసారి ముఠా విజయం

**ఫలించని మోదీ, రాహుల్ రోడ్‌షోలు**

**ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థి**

**అంజన్‌కుమార్‌యాదవ్, బీజేపీ అభ్యర్థి పూసరాజు**



అభివాదం చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, డిసెంబర్ 3, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో మరోసారి ముఠా గోపాల్ విజయం సాధించారు. ముందు నుండి ఎంతో ఉత్కంఠ రేకెత్తించిన ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, బీజేపీ అభ్యర్థి పూసరాజులు ఓటమి చవిచూశారు. ఎలాగైనా మాదే విజయం అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేసిన మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులలో చివరకు విజయం బీఆర్ఎస్‌నే వరించింది. ఎలాగైనా ముషీరాబాద్‌లో గెలిచి తీరాలనే పట్టుదలతో జాతీయ పార్టీల అధినాయకులు సైతం ఇక్కడ రోడ్‌షో నిర్వహించి, ప్రజల మన్నన పొందాలని ప్రయత్నాలు చేసినప్పటికీ అవి విఫలమయ్యాయి. దేశ ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సైతం ఈ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించిన విషయం తెలిసినదే. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ చివరకు ప్రజలు మాత్రం ముఠా గోపాల్‌నే గెలిపించారు.

**పెరిగిన మెజారిటీ:** గత ఎన్నికలతో పోల్చి చూస్తే ఈసారి ముషీరాబాద్ లోని ప్రధాన పార్టీలకు మెజారిటీ పెరిగింది. 2018 ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ 72,997 ఓట్లు సాధించగా ఈసారి 75,207 ఓట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ 36,087 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలవగా, ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ 37,410 ఓట్లు సాధించి రెండవ స్థానాన్ని నిలబెట్టారు. గత ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి డాక్టర్ కే.లక్ష్మణ్ 30.813 ఓట్లు సాధించి, మూడవస్థానానికి పరిమితమవ్వగా ఈసారి కూడా బీజేపీ అభ్యర్థి పూసరాజు 35,443 ఓట్లు సాధించి, మూడవ స్థానానికే పరిమితం అయ్యారు.

**ముషీరాబాద్ ప్రజలకు ధన్యవాదములు:** ముఠా గోపాల్: తనపై విశ్వాసంతో తనకు మరోసారి ప్రజా సేవ చేసే అవకాశం కల్పించిన ముషీరాబాద్ ప్రజలకు ధన్యవాదములు తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే ముఠాగోపాల్ తెలిపారు. ఆదివారం దోమలగూడ ఏవీ కళాశాలలో ఎన్నికల లెక్కింపు కార్యక్రమం అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. తమ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై ఎప్పటికీ పోరాడుతూనే ఉంటామని, ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఉంటానని స్పష్టం చేశారు.

**ముషీరాబాద్‌లో సంబురాలు:** ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ విజయం సాధించటంతో ముషీరాబాద్‌లో సంబురాలు అంబరాన్నంటాయి. ఎన్నికల లెక్కింపు ప్రారంభం అయినప్పటి నుండీ ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసిన ముషీరాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు ముఠా గోపాల్ విజయం సాధించటంతో టపాసులు కాల్చి, రంగులు చల్లుకున్నారు. ఈ సంబురాలలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహా, డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, రాకేష్‌కుమార్, నాయకులు ముఠా నరేష్, ముచ్చకుర్తి ప్రభాకర్, సుధాకర్‌గుప్తా, సోమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ విజయం

### వరుసగా రెండోసారి.. మొత్తం ఆరోసారి.. రికార్డు సృష్టించిన దానం



ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో దానం నాగేందర్ గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయరెడ్డిపై 22,104 ఓట్ల మెజార్టీతో దానం నాగేందర్ విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో దానం నాగేందర్‌కు 67,165 ఓట్లు రాగా విజయారెడ్డికి 45,061 ఓట్లు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి 37,931 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. నోటాకు 1188 ఓట్లు రావడం విశేషం. ఈ విజయంతో మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యేగా దానం నాగేందర్ విజయం సాధించి రికార్డు సృష్టించారు. 2018లో ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన దానం 2023 ఎన్నికల్లో అదే పార్టీ నుంచి మళ్ళీ పోటీ చేసి విజయం సాధించి వరుసగా రెండోసారి గెలుపొందటం విశేషం. రాష్ట్ర మొత్తం కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ, ఖైరతాబాద్‌లో మాత్రం ఆ గాలిని తట్టుకొని భారీ మెజార్టీతో గెలుపొందారు. సమైక్య రాష్ట్రంలో గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అనంతరం తొలిసారిగా ఏర్పడిన ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి, ఎమ్మెల్యేగా దానం గెలుపొంది రాష్ట్రంలో మంత్రిగా పని చేశారు. అంతకుముందు ఖైరతాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా మేయర్ గద్వాల విజయలక్ష్మీ, కార్పొరేటర్లు, కార్యకర్తలతో కలిసి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు వనం సంగీత యాదవ్, వెల్దండ వెంకటేష్, ఫిల్మ్‌నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్‌రావు, వనం శ్రీనివాస్ యాదవ్, సురుశెట్టి యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**భారీ ర్యాలీ..** ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన దానం నాగేందర్ అభిమానులు బిఆర్ఎస్ కార్యకర్తలు యూసుఫ్ గూడాలోని స్టేడియంలో కౌంటింగ్ సెంటర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. డిఎన్ఆర్ఎస్ బిఆర్ఎస్ అంటు నినాదాలు ఇస్తూ భారీ ర్యాలీ నిర్వహించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. యూసుఫ్‌గూడా స్టేడియం నుంచి మొదలైన ఈ ర్యాలీ జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ మీదుగా ఫిల్మ్‌నగర్ చౌరస్తా వరకు సాగింది. ఈ ర్యాలీలో వందలాది కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలతో హోరెత్తించి నృత్యాలు చేశారు.

## ముషీరాబాద్ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా : ముఠాగోపాల్

చిక్కడపల్లి డిసెంబరు 3 ప్రభాతవార్త: ముషీరాబాద్ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఠాగోపాల్ వ్యాఖ్యానించారు. ఆదివారం గాంధీనగర్‌లో తనను కలిసిన స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. స్థానిక బిఆర్ఎస్ నేత ముఠానరేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఠాగోపాల్ మాట్లాడారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలిపించాయని, కెసిఆర్, కెటిఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జైయువసేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

గాంధీనగర్ డివిజన్‌లో జై యువసేన అధినేత శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానికంగా కార్యకర్తలు, నాయకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఠాగోపాల్‌కు మద్దతుగా పెద్దఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు 'ముఠాగోపాల్ నాయకత్వం వర్ధిల్లాలి','బిఆర్ఎస్ జిందాబాద్, కెసిఆర్ జిందాబాద్, కెటిఆర్ జిందాబాద్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

## బిజెపి వైఖరి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాలి

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల మాల ప్రజా సంఘాల జెఎసి జాతీయ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. మాలల పంతం బిజెపిని రాజకీయంగా అంతం అనే నినాదంతో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాలలు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసిందని జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య చెప్పారు. ఈ ఎన్నికల్లో బిజెపి నిలబెట్టిన 20 స్థానాల్లో ఎస్సీ అభ్యర్థులు ఓడిపోయారని, వారిలో మాదిగలు కూడా ఉన్నారని, మాదిగల ఓట్లు పార్టీలుగా చీలిపోయాయని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశం బిజెపికి కలిసి రాలేదన్నారు. కర్ణాటకలో కూడా బిజెపి వర్గీకరణ అంశాన్ని లేవనెత్తి ఓడిపోయిందని, ఇప్పటికైనా బిజెపి తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా మూల్యం చెల్లించుకోక తప్పదని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బొందపెడతామని ఆయన హెచ్చరించారు. వర్గీకరణ అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొంతవరకు నిజమైన డిమాండ్ అని రెండు తెలుగు రాష్ట్రాల ఆవిర్భావంతోనే కాలం చెల్లిన ఆశాస్త్రీయమైన డిమాండ్ అని దళితులందరూ భావించాలని కోరారు. దళితులంతా కలిసి కట్టుగా రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన సమయం అసన్నమైందని జి.చెన్నయ్య పిలుపునిచ్చారు.

## కుత్బుల్లాపూర్‌లో హ్యాట్రిక్ విజయం సాధించిన కెపి వివేకానంద

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : తీవ్ర ఉత్కంఠ రేకెత్తించిన అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నుండి కెపి వివేకానంద హ్యాట్రిక్ విజయం సాధించారు. హ్యాట్రిక్ విజయం సాధించడం ఒక ప్రత్యేక కాగా, తెలంగాణ రాష్ట్రానికికే అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా కెపి వివేకానంద మరొక రికార్డు సృష్టించారు. 85400 ఓట్ల మెజార్టీతో పాటు మొత్తం బిఆర్ఎస్‌కు 1087327 ఓట్లు సాధించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి పోల్ అయిన ఓట్లు 400308 ఓట్లు నమోదు కాగా, సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డికి 100884 ఓట్లు రాగా భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసిన కూన శ్రీశైలంగౌడ్‌కు 101927 ఓట్లు నమోదయ్యాయి. దీనితో వివేకానంద హ్యాట్రిక్ సాధించడమే కాక, తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 85400 ఓట్ల మెజార్టీతో రికార్డు సాధించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కెసిఆర్ సంక్షేమ పథకాలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంపై ప్రత్యేక ప్రభావాన్ని చూపించాయని, ఈ ప్రభావమే అత్యధిక మెజార్టీకి కారణమని అన్నారు. పాలక పక్షంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సేవకే ప్రాధాన్యతను ఇస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం కెసిఆర్, కెటిఆర్‌లకు ఈ విజయం అంకితం చేస్తున్నానని అన్నారు. అనంతరం సూరారంలోని కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పురవీధులగుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్పోరేటర్లు కొలుకుల జగన్, రావుల శేషగిరిరావు, పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల సురేష్‌రెడ్డి, మహమ్మద్ రఫీలతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విజయంతో భోలక్‌పూర్‌లో సంబరాలు

సికింద్రాబాద్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మంత్రిగా, నియోజకవర్గం ఎమ్మెల్యేగా తాను చేసిన సేవలను, అభివృద్ధిని గుర్తించిన ఓటర్లు సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలపించారని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలపారు. సనత్‌నగర్ నియోజకర్గంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ విజయం సాధించడంతో భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు విజయోత్సవాలను జరుపుకున్నారు. మూడు పర్యాయాలు క్రమం తప్పకుండా గెలుపొందిన తలసాని శ్రీనివాస్ యాదవ్ హ్యాట్రిక్ సాధించారని సంబరాలు జరపుకున్నారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగా గుర్రం పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లోనే ఉంటూ, వారికి సేవకే అంకితమైన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఓటర్లు గుర్తించారని, అత్యధిక మెజారిటీతో గెలిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు. ఈ కార్యాక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు ఇతర నేతలు పాల్గొన్నారు.

## అంబర్‌పేట్ ఎమ్మెల్యేగా కాలేరు వెంకటేష్ విజయం

### 24, 537 ఓట్ల మెజార్టీతో గెలుపు.. వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక



ఆర్‌వో అపర్ణ నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, డిసెంబరు 3,ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ తన సమీప అభ్యర్థి సి.కృష్ణ యాదవ్(బిజెపి)పై 12, 537 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. రెడ్డి కళాశాలలో ఈకౌంటింగ్ జరిగింది. 18 రౌండ్ల ఓట్ల లెక్కింపులో మూడు రౌండ్లను మినహాయిస్తే సిట్టింగ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రతిరౌండ్‌లోనూ అధిపత్యం కొనసాగించారు. ఈనియోజకవర్గంలో 3,77,101 ఓట్లు ఉండగా వీరిలో పురుషులు 1,46,206, మహిళలు 1,36,883, ఇతరులు 11మంది ఉన్నారు. గత నెల 30న జరిగిన ఓటింగ్‌లో 1,45,470 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈనియోజకవర్గంలో 1013 పోస్టల్ ఓట్లు ఉన్నాయి. వీటిలో బిజెపి అభ్యర్థి సి.కృష్ణయాదవ్‌కు 370 ఓట్లు,కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డికి 322 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్‌కు 279 ఓట్లు వచ్చాయి. ప్రతిరౌండ్‌లో నోటాకు ఓట్లు పడటం గమనార్హం. 18రౌండ్లలో నోటాకు 1308 ఓట్లు వచ్చాయి. ఈనియోజకవర్గం నుంచి 20 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఏడుగురు స్వతంత్ర్య అభ్యర్థులు రంగంలో ఉండగా మిగతా 13మంది వివిధ పార్టీలకు చెందిన వారు ఉన్నారు. బిజెపి మినహా మిగతా పార్టీల అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

## తెలంగాణలో భారీ మెజార్టీతో దూసుకెళ్లిన కాంగ్రెస్

నిజాంపేట్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : తెలంగాణలో భారీ మెజార్టీతో దుసుకెవెళ్లిన కాంగ్రెస్‌ను అందెలం ఎక్కించిన ప్రజానీకానికి నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం 2023 ఎలక్షన్‌లో అశేషంగా ప్రజాదరణతో విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు వేల సంఖ్యలలో నిజాంపేట్‌లోని బస్టాప్ అభయ ఆంజనేయ స్వామి గుడి దగ్గర బాణ సంచాలను కాలుస్తూ సంబరాలు చేశారు. అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో చిందులు వేశారు. కొలను శ్రీనివాస్‌రెడ్డి రేవంత్‌రెడ్డికి, రాహుల్‌గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ మీద నమ్మకంతో ఓటు వేసిన తెలంగాణ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు.

## గోషామహల్ మళ్లీ కమలానిదే..

### బిఆర్ఎస్ అభ్యర్థి నందకిషోర్ వ్యాస్‌పై 21వేల312 ఓట్ల మెజార్టీతో బిజెపి అభ్యర్థి రాజాసింగ్ ఘన విజయం

గోషామహల్,డిసెంబర్ 3 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జరిగిన ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి బిజెపి తరపున రంగంలోకి దిగిన టి.రాజాసింగ్ తన సమీప టిఆర్ఎస్ అభ్యర్థి నందకిషోర్‌వ్యాస్‌పై 21వేల 312ఓట్ల తేడా ఘనవిజయం సాధించారు. నవంబర్ 30 ఎన్నికలు జరిగిన విషయం విధితమే. ఆదివారం కోఠి ఉస్మానియా ఉమెన్స్ కళాశాలలో ఉదయం 8 గంటలకు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.విక్టర్ పర్యవేక్షణలో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి అభ్యర్ధుల ఏజెంట్ల సమక్షంలో గోషామహల్ నియోజకవర్గం ఓట్లను లెక్కింపును ప్రారంభించారు. స్వతంత్ర అభ్యర్దులు వచ్చి ఓట్ల లెక్కింపుకు వచ్చి పరిశీలించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్‌నుంచి మొదలుకుని ఈవీఎంలనుంచి మొదట నుంచి చివరి రౌండ్ల వరకు ఆయా పార్టీల అభ్యర్దుల ఏజెంట్లకు ఉత్కంఠ నెలకొంది. టిఆర్ఎస్ అభ్యర్థి నందకిషోర్‌వ్యాస్ దత్తాత్రేయ, జాంబాగ్ డివిజన్ నుంచి మెజార్టీలోనిలిచారు. అటు గన్‌ఫౌండ్రి, బేగంబజార్, గోషామహల్, మంగళ్‌హాట్ డివిజన్‌ల్లో బిజెపి అభ్యర్థి టి.రాజాసింగ్‌లోథా అధిక్యతలో కొన సాగించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎం.సునీతరావు కూడా ఏ ఒక రౌండ్‌లో అధిక్యత సాధించలేక పోయారు. దత్తాత్రేయనగర్ డివిజన్‌లో బిఆర్ఎస్‌కు అధిక్యత లభించినప్పటికి ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి అభ్యర్థి రాజాసింగ్‌కు 79వేల951 ఓట్లు లభించాయి. బిఆర్ఎస్ అభ్యర్థి నందకిషోర్ వ్యాస్‌కు 58వేల639ఓట్లు లభించాయి. రాజాసింగ్‌లోథా నందకిషోర్‌వ్యాస్‌పై 21వేల312 ఓట్లు తేడా విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి 6వేల209 ఓట్లు పోలయ్యాయి. తన డిపాజిట్ కోల్పోయింది. కాగా అనంతరం ఎన్నికల అధికారి వి.విక్టర్ చేతుల మీదుగా రాజా సింగ్‌లోథా గెలిచిన దృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. సుల్తాన్‌బజార్ ఎసిపి గంగిరెడ్డి ఆద్వర్యంలోకోఠి ఉమెన్స్ కళాశాల ఆవరణలో భారీపోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. బిజెపి శాసనసభ్యులుగా విజయం సాధించిన విషయం తెలుసుకున్న కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్, లాల్‌సింగ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోఠి ఉమెన్స్ కళాశాల వద్ద చేరుకుని సంబురాలు చేసుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా అదనపు పోలీసు బలగాలతో మోహరింప చేశారు. 2018 సంవత్సరంలో జరిగిన ముందుస్తు ఎన్నికల్లో17వేలపైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా ఐదేళ్ల తరువాత నిర్వహించిన ఎన్నికల్లో 21వేల 312 ఓట్లుగా గోషామహల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా 4వేల ఓట్లు సాధించాడు.

## క్రిస్టియన్ మైనారిటీలు కాంగ్రెస్ గెలుపు కోసం ఎంతో కృషి చేశారు

చిక్కడపల్లి, డిసెంబరు 3ప్రభాతవార్త: తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేయడం వల్ల మంచి ఫలితాలు ప్రజలు ఇచ్చారని, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, క్రిస్టియన్ మైనారిటీ సీనియర్ నేత గోనె సాల్మన్ రాజ్ అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రైస్తవులందరిని కాంగ్రెస్ ప్రభుత్వ రావాలని, మద్దతు ఇవ్వాలని సామాజిక మాధ్యమాల ద్వారా, ఇతర మార్గాల ద్వారా చేసిన విజ్ఞప్తుల మేరకు అందరు సహకరించారన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం జరిగిందని, ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి క్రైస్తవ మైనారిటీలు చేసిన కృషిని కొత్త ప్రభుత్వం గుర్తుంచుకోవాలని కోరారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తమ కనీస అవసరాలను తీర్చడంలో విఫలమైందని, 9 సంవత్సరాల నుంచి కెసిఆర్‌కాని, కెటిఆర్‌గాని తమకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగానే ఈ దఫా తామంతా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకుని ముందుకు సాగామని, ఫలితంగా విజయం సాధ్యమైందన్నారు.

# కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా

## కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన లాస్య నందిత


లాస్యకు అభినందనలు తెలుపుతున్న బిఆర్ఎస్ శ్రేణులు

కంటోన్మెంట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు తన తండ్రి ఆలోచన విధానంలో ఎల్లప్పుడు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా లాస్య బారీ మెజార్టీ తో విజయం సాధించిన సందర్భంగా ఆదివారం కార్ఖానలోని ఆమె కార్యాలయంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాధం, నళిని కిరణ్, అనితా ప్రభాకర్, కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబు, అంబాల శ్రీను, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, ముప్పిడి గోపాల్, మార్కెట్ డైరెక్టర్ బత్తుల నారాయణలతో పాటు వేలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే లాస్యకు, ఆమె తల్లి గీత, సోదరి నివేదితలకు అభినందనలు తెలియజేశారు.

**కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా లాస్య నందిత**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలు తమను బారీ మెజార్టీతో గెలిపించేందుకు సహకరించిన కార్యకర్తలకు, నాయకులకు ఎమ్మెల్యే లాస్య నందిత అభినందనలు తెలియజేశారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తమను ఓడించేందుకు బిజెపి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, దుష్ప్రచారాలు చేసినప్పటికి కంటోన్మెంట్ ప్రజలు అడబిడ్డకే అండగా నిలిచారన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న బిడ్డకే పట్టడం కట్టడం, ప్రజలకు నిరంతరం రుణపడి ఉంటామన్నారు. కంటోన్మెంట్‌లో గులాబి జెండాకు తిరుగులేదన్నారు. కంటోన్మెంట్ అంటేనే కంటోన్మెంట్, సాయన్న అంటే కంటోన్మెంట్ ప్రజలని నిరూపించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. కంటోన్మెంట్ ఓటర్లందరికి అభినందనలు తెలియజేశారు. తన గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులకు, తెలంగాణ ఉద్యమ కారులకు, దివంగత ఎమ్మెల్యే సాయన్న అభిమానులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా బిఆర్ఎస్ అధినేత ముఖ్య మంత్రి కేసిఆర్, మంత్రులు కేటిఆర్, తలసాని శ్రీనివాసస్ యాదవ్, ఎన్నికల ఇన్‌ఛార్జి గజ్జెల నాగేశ్, ఎం.ఎన్.శ్రీనివాస్‌లకు లాస్య కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి నేతలు తనను మానసిక క్షోభకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుట్రలకు ప్రజలే ఆ పార్టీ అభ్యర్థికి తగిన గుణపాఠం చెప్పారని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

# శ్రీరంగనాథుని నాధుడుగా చేసుకున్న పవిత్ర పరిణయగాథ గోదాకళ్యాణం


గోదాకళ్యాణం కూచిపూడి సంగీత నృత్యరూపకంలో దృశ్యం

రవీంద్రభారతి, డిసెంబరు 3 ప్రభాతవార్త : నృత్యకిన్నెర ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆదివారం రాత్రి నృత్యగురు డా. మద్దాళి ఉషాగాయత్రి శిష్యులచే శ్రీరంగనాథుని నాధుడుగా చేసుకున్న సౌందర్యలలామ పవిత్ర పరిణయ గాథ గోదాకళ్యాణం కూచిపూడి సంగీత నృత్యరూపకం కళ్లకుకట్టినట్లు అద్భుతంగా ప్రదర్శింపబడింది. ఈ సంగీత నృత్యరూపకంలో ప్రముఖకవి దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రిచే రచింపబడిన తిరుప్పావై నుండి కొన్ని పాశురములు సంగ్రహించబడ్డాయి. గోదాకళ్యాణం నృత్యరూపకం రచన బ్నిం; సంగీతం వెంపటి శ్రీవల్లీశర్మ, నృత్యదర్శకత్వం గురు డా. మద్దాళి ఉషాగాయత్రి వహించగా వాద్యసహకారంలో నట్టువాంగం ఎం.ఉషాగాయత్రి, గాత్రం శ్రీవల్లీశర్మ, పశుమర్తి శేషుబాబులు, మృదంగం శ్రీధరాచార్య, వయోలిన్ కె.అనిల్‌కుమార్, వేణువు వెంకటేష్, వీణ శ్రీనివాస్, తబల శ్రీకాంత్‌లు అద్భుతంగా అందించి గోదాకళ్యాణం కూచిపూడి సంగీత నృత్యరూపకాన్ని మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ అతిథులు డా. కాకునూరి నారాయణమూర్తి, దాసరి బాలయ్య, డా. ఓలేటి పార్వతీశంలు గురువు ఉషాగాయత్రిని, ఆమె శిష్యులను ఎంతగానో అభినందించి ఘనంగా సత్కరించారు.

# బిఆర్ఎస్ కుటుంబ, అవినీతి, నిర్లక్ష్య పాలన పట్ల విసుగు చెందారు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఎస్తేర్‌రాణి


సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు ఎస్తేర్‌రాణి

చిక్కడపల్లి, డిసెంబరు 3 ప్రభాతవార్త: బిఆర్ఎస్ కుటుంబ, అవినీతి, నిర్లక్ష్య పాలన పట్ల విసుగుచెందిన ప్రజలు మార్పును కోరుతూ కాంగ్రెస్‌కు పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఎస్తేర్‌రాణి అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల ఆదివారం గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లో సంబురాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలను ఆకట్టుకున్నాయని, అధికారం చేపట్టగానే పక్కాగా అమలు చేస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి రాష్ట్ర ప్రజలు బ్రహ్మ రథం పట్టారని, ఈ విజయం ఆమెకు అంకితమన్నారు. కార్యక్రమంలో ఎంబి.చరన్చ ఫార్మర్ ఉమెన్స్ చైర్‌పర్సన్ కొత్తపల్లి రజనీ, నేతలు ఎస్.జాన్‌కెన్నడీ, బెట్టిన, సుహాసిని, గ్రేస్ నిర్మల, సలోమి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ముందు తరాల వివరాల సేకరణతో చికిత్స సులభతరం

## అలర్జీపై జరిగిన జాతీయ వర్క్‌షాప్‌లో వైద్యనిపుణులు

హైదరాబాద్, డిసెంబర్ 3,ప్రభాతవార్త: అలర్జీ కేసులకు రోగి ముందుతరాలకు సంబంధించిన వివరాలను సేకరించడం ద్వారా 50-60 చికిత్సఅందించేందుకు ఉపయోగపడుతుందని వైద్యనిపుణులు పేర్కొన్నారు. ఈమేరకు అమీర్‌పేట్‌లో ఆస్టర్‌ప్రైమ్ ఆసుపత్రిలో నాప్‌కాన్ 2023 వర్క్‌షాప్‌ను జాతీయ, అంతర్జాతీయ వైద్యనిపుణులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నానాటికి పెరుగుతున్న అలర్జీ కేసులకు తగిన చికిత్స అందించడంలో నైపుణ్యాన్ని సంతరినంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలర్జీ రోగులు వైద్యులను సంప్రదించినప్పుడు వారితో పదినిమిషాలు మాట్లాడి వారి మూడు తరాల చరిత్ర తెలుసుకోగలిగితే అలర్జీ కేసులను ఖచ్చితంగా నిర్ధారించి తగిన చికిత్స అందించవచ్చాని పేర్కొన్నారు. ఎప్పుడైతే లక్షణాలు గుర్తించగలుగుతామో అప్పుడు ఇమ్యూనోతెరఫీ ద్వారా చికిత్స అందించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిఈవో కెటి దేవానంద్, డా.వ్యాకరణం నాగేశ్వర్‌రావు, అలర్జీ నిపుణులు పి.కె వేదాంతం, ముంబై వైద్యులు డా.సుబ్రమణ్యం నటరాజన్, డా.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి గెలుపుతో ఘట్‌కేసర్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబంరాలు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 3, ప్రభాత వార్త: మేడ్చల్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి దాదాపు 32 వేలకు పైగా మేజారిటీతో గెలుపొందడంతో ఆపార్టీ నాయకులు ఆదివారం సంబంరాలు జరుపుకున్నారు. ఓ వైపు స్థానిక ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కానుండటంతో ఇక్కడి నాయకుల్లో సంతోషంతో పాటు నిరాశ నెలకొంది. స్థానికంగా కాంగ్రెస్ అభ్యర్థిపై బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందడంతో బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకుని విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఘట్‌కేసర్ మండలంలోని కొర్రెముల, అవుశాపూర్, అంకుశాపూర్, కాచవాని సింగారం, ప్రతాప సింగారంతో పాటు పోచారం మున్సిపల్‌లో బీఆర్ఎస్ శ్రేణులు సంబంరాలు జరుపుకున్నారు. కొర్రెములలో గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చడంతో పాటు స్వీట్లు పంపిణీ చేసి సంబంరాలు జరుపుకున్నారు. మరో వైపు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టుడంతో సంబంరాలు జరుపుకున్నారు. రాష్ట్రంలో అధికారం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడంతో స్థానికంగా కాంగ్రెస్ పార్టీకి చేరికల ద్వారా మహర్దశ రానుందని కాంగ్రెస్ శ్రేణులు వాపోతున్నారు.

# రాజేంద్రనగర్‌లో వరుసగా నాలుగోసారి గెలిచిన ప్రకాశ్‌గౌడ్

- గండిపేట మండలంలో అంబరాన్నంటిన టీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు
- బాణాసంచాను పేల్చి, మిఠాయిలు తినిపించుకున్న నాయకులు
- రాజేంద్రనగర్ ప్రజల ఋణం తీర్చుకోలేనిది : ప్రకాశ్‌గౌడ్



చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డితో కలిసి రాజేంద్రనగర్ ఆర్.ఓ మల్లయ్య చేతుల మీదుగా గెలుపు ధృవీకరణ పత్రంను అందుకుంటున్న ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 3 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వరుసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా తొలుకంటి ప్రకాశ్‌గౌడ్ తన సమీప ప్రత్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి(బిజెపి)పై 32,096 ఓట్ల మెజారిటీతో విజయ దుందుభిని మ్రోగించారు. ప్రకాశ్‌గౌడ్(బిఆర్ఎస్)కు 1,21,734 ఓట్లు రాగా రెండో స్థానంలో ఉన్న తోకల శ్రీనివాస్‌రెడ్డి(బిజెపి)కి 89,638 ఓట్లు, మూడో స్థానంలో కస్తూరి నరేందర్ ముదిరాజ్(కాంగ్రెస్)కు 82,057, స్వామియాదవ్(ఎంఐఎం)కు 25,670 ఓట్లు వచ్చాయని ఆర్.ఓ మల్లయ్య వివరించారు. 2009.లో జరిగినపునర్విభజనలో భాగంగా చేవెళ్ల నుంచి విడిపోయి గండిపేట, రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలు కలిపి కొత్తగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏర్పాటయ్యింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏర్పటయ్యింది నా కోసమే అన్నట్లు ఇక్కడి నుంచి ప్రకాశ్‌గౌడ్ వరుసగా 2009, 2014, 2018, 2023లో విజయాలు సాధిస్తూ వచ్చారు. రాజేంద్రనగర్ గడ్డ నా అడ్డా అన్న మాటను మరో మారు ప్రకాశ్‌గౌడ్ నిరూపించుకున్నారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీస్తున్నా రాజేంద్రనగర్‌లో మాత్రం కారు స్పీడ్ ముందు కమలం, హస్తం పార్టీలు నిలువలేకపోయాయి. ఈ దఫా బిజెపి, కాంగ్రెస్‌ల నుంచి గట్టిపోటీ ఉంటుందని, ఎవరు గెలిచినా పది వేల ఓట్ల లోపు మెజారిటీతోనే గెలుస్తారని అంతా భావించారు. కానీ వాటిన్నింటిని తలకిందులు చేస్తూ బిఆర్ఎస్ నుంచి బరిలో దిగిన ప్రకాశ్‌గౌడ్ ఏకంగా 32 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీని సాధించి, ఈ గడ్డపై నాకు తిరుగు లేదని నిరూపించుకున్నారు. రాష్ట్రమంతా 2009.లో వైఎస్సార్ నేతృత్వంలోని కాంగ్రెస్ గాలి, 2014.లో టిఆర్ఎస్ గాలి, 2023.లో కాంగ్రెస్ గాలి బలంగా వీస్తున్న తరుణంలో సైతం రాజేంద్రనగర్ గడ్డపై ప్రకాశ్‌గౌడ్ గాలే వీస్తుందని భారీ మెజారిటీతో గెలిచి చూపించారు. నిత్యం ప్రజల మధ్యనే ఉండటం, తన దృష్టికి ప్రజలు ఏ సమస్యను తెచ్చినా వెంటనే స్పందించడం, అధికారులను గాని, ప్రత్యర్థి పార్టీల ప్రజా ప్రతినిధులను గాని ఇబ్బందులకు గురి చేయకుండా తన పని తాను చేసుకుపోవడం ప్రతీసారి ఆయన గెలుపుకు దోహదం చేస్తున్నాయి. మంత్రులే ఓడిపోయిన ప్రస్తుత తరుణంలో గెలిచి నిలిచిన ప్రకాశ్‌గౌడ్‌కు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

| సంవత్సరం | సాధించిన ఓట్లు | ప్రత్యర్థి | మెజారిటీ |
|---|---|---|---|
| 2009 | 49,522 | జ్ఞానేశ్వర్ ముదిరాజ్ | 7,485 |
| 2014 | 77,843 | జ్ఞానేశ్వర్ ముదిరాజ్ | 25,881 |
| 2018 | 1,08,964 | గణేష్ గుప్త | 58,373 |
| 2023 | 1,21,734 | తోకల శ్రీనివాస్‌రెడ్డి | 32,096 |

**రాజేంద్రనగర్ ప్రజల ఋణం తీర్చుకోలేనిది :** విజయానంతరం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ నా నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేనిదన్నారు. నాలుగు మార్లు పోటీలో ఉంటే వరుసగా నాలుగు మార్లు నన్నే ఆశీర్వదించారని, వారి ప్రేమాభిమానాలను మరువలేనన్నారు. ఈ విజయం నా బాధ్యతను మరింత పెంచిందని, మరింత ఎక్కువగా ప్రజలకు సమయంను ఇస్తానని, ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా ప్రజలు నా వద్దకు వచ్చి చెప్పాలని, వెంటనే పరిష్కరిస్తానని ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ ఎమ్మెల్యే పదవి మీదని, మీరిచ్చిన అధికారంతోనే నేను అసెంబ్లీకి వెళ్తున్నానని, మీ సేవకే ఈ పదవిని వినియోగిస్తానని తెలిపారు. నా గెలుపు కోసం నెల రోజులుగా నిద్రాహారాలు మాని పని చేసిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు.

**అంబరాన్నంటిని సంబరాలు :** రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన తొలుకంటి ప్రకాశ్‌గౌడ్ వరుసగా నాలుగోసారి భారీ మెజారిటీతో గెలుపొందడంతో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. గండిపేట మండలంలోని అన్ని గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున బాణా సంచాను పేల్చి, ఒకరికొకరు ఆలింగనం చేసుకొని, మిఠాయిలు పంచుకొని తమ ఆనందాన్ని ప్రకటించు కున్నారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తలారి వెంకటేష్ ముదిరాజ్, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, రామేశ్వరం నర్సిహ్మా, కొండకళ్ల రామకృష్ణారెడ్డి, బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్‌లు, కార్పోరేటర్లు చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, మాలతీ నాగరాజు, పద్మావతి పాపయ్య యాదవ్, లతా ప్రేమ్‌గౌడ్, నిఖిలా సంగారెడ్డి, సాగర్‌గౌడ్, అస్లాం, గౌషియా ఖాజా, సహకార సంఘం అధ్యక్షులు రాందాస్, నేతలు గోపాల్ ముదిరాజ్, రావులకోళ్ల నాగరాజులు, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, కౌన్సిలర్లు అరుణజ్యోతి, ఉషారాణి, శివారెడ్డి, సునీత గణేషన, విజేత ప్రశాంత్ యాదవ్, పత్తి శ్రీకాంత్, యాదమ్మ, మణికొండ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తదితరులంతా ప్రకాశ్‌గౌడ్ విజయం పట్ల సంబరాలు చేసుకున్నారు.

# హైటెక్‌సిటీలో మరోమారు బిఆర్ఎస్ పాగా

- కాంగ్రెస్ అభ్యర్థిపై 46,647 వేల భారీ మెజారిటీతో గెలుపొందిన గాంధీ
- మూడోస్థానానికి పరిమితమైన బిజెపి
- నోటాకు 3వేల పైచిలుకు ఓట్లు


అరెకపూడి గాంధీ విజయోత్సవ సంబరాలు

గచ్చిబౌలి, డిసెంబరు 3 ప్రభాతవార్త : హైటెక్‌సిటీతోపాటు వందలాది ఐటి కంపెనీలతో శేరిలింగంపల్లిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లామని ప్రచారం చేసిన బిఆర్ఎస్ పార్టీని శేరిలింగంపల్లి ఓటర్లు మరోసారి ఆధరించారు. హైటెక్ నియోజకవర్గం శేరిలింగంపల్లిలో అభ్యర్థి అరెకపూడి గాంధీ హాట్రిక్ విజయం సాధించి, బిఆర్ఎస్ జెండాను మరోసారి ఐటి గడ్డపై రెపరెపలాడించారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ మీద 46,647ఓట్ల మెజారిటీతో బిఆర్ఎస్ అభ్యర్థి గాంధీ విజయం సాధించారు. దాదాపు 7.32 లక్షల ఓట్లతో దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా పేరుగాంచిన శేరిలింగంపల్లిలో అతి తక్కువగా 48.75 శాతం పోలింగ్ నమోదు కావడంతో ఎన్నికలు జరిగిన నాటినుంచి మూడు ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిల అభ్యర్థులు గెలుపుపై ఎవరికి వారే ధీమాపెట్టుకున్నారు. అయితే ఓట్ల లెక్కింపులో మాత్రం బిఆర్ఎస్ ఏకపక్షంగా తన జైత్రయాత్రను సాగించింది. కౌంటింగ్ ప్రక్రియ గచ్చిబౌలి స్టేడియంలో 28 టేబుళ్లను ఏర్పాటు చేసి 23 రౌండ్లలో చేపట్టగా, ప్రతి రౌండ్‌లో బిఆర్ఎస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించింది. రెండవ స్థానంలో నిలిచిన కాంగ్రెస్, మూడవ స్థానంతో సరిపెట్టుకున్న బిజెపి పార్టీలు బిఆర్ఎస్‌కు ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయాయి. ఎన్నికలకు ముందు నుంచి శేరిలింగంపల్లిలో త్రిముఖ పోరు అని ఎన్నికల పరిశీలకులు భావించగా, ఏ రౌండ్‌లోనూ కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు పోటీ ఇవ్వలేకపోయారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొత్తం 7,32,506 ఓట్లకు గాను ఎన్నికల్లో 3,57,074 ఓట్లు పోలయ్యాయి. పోలైన ఓట్లలో బిఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ 1,56,577 ఓట్లు సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు 1,09,930 ఓట్లురాగా, బిజెపి అభ్యర్థి రవికుమార్‌యాదవ్‌కు 79,664 ఓట్లు పోలయ్యాయి. 4వ స్థానంలో నిలిచిన బిఎస్‌పి అభ్యర్థి శ్రీనివాస్‌యాదవ్ కేవలం 1,113 ఓట్లను సాధించి నాల్గవ స్థానంలో నిలిచాడు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొత్తం 31మంది అభ్యర్థులు పోటీపడినా మూడు జాతీయ పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిల మధ్యే ప్రధానంగా పోటీ నడిచింది. బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కౌంటింగ్‌లో మొదటి రౌండ్ నుంచి స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించారు. మొత్తం 23 రౌండ్లలో ఏ ఒక్క రౌండ్‌లోనూ కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఆదిక్యం ప్రదరి ంచలేకపోయారు. మొదటిరౌండ్‌లోనే 1,244 ఓట్ల మెజారిటీతో బోణీ కొట్టిన అరికెపూడి గాంధీ అనంతరం వెనుతిరిగి చూడలేదు. రౌండ్ రౌండ్‌కు తన ఆధిక్యతను కొనసాగిస్తూ చివరి రౌండ్ వరకు లెక్కింపును పూర్తిగా ఏకపక్షంగా మార్చారు. 12వ రౌండ్‌లో అత్యధికంగా 5,970ఓట్ల మెజారిటీని సాధించిన గాంధీ, 20వ రౌండ్‌లో అత్యల్పంగా 421ఓట్ల మెజారిటీని సాధించారు. ఇక శేరిలింగంపల్లిలో మొత్తం 3,141 మంది ఓటర్లు పోటీలో నిలిచిన అభ్యర్థులెవరూ తమకు నచ్చలేదంటూ నోటాకు ఓటు వేశారు. ఎన్నికలకు కొన్ని నెలల ముందే అభ్యర్థిగా ప్రకటించడంతో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో ముందుండడం, సెటిలర్లు అండగా నిలువడం, కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకును బిజెపి అభ్యర్థి గణనీయంగా చీల్చడం బిఆర్ఎస్ విజయానికి కారణమని పరిశీలకులు భావిస్తున్నారు.

**కుటుంబ సభ్యుడిగా అక్కున చేర్చుకున్నారు : గాంధీ**

శేరిలింగంపల్లి ప్రజలు తనను ఓ కుటుంబ సభ్యుడిగా అక్కున చేర్చుకొని హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టారని విజయం సాధించిన బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. అభివృద్ధి ధ్యేయంగా తనను ఆశీర్వదించిన నియోజకవర్గం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా శేరిలింగంపల్లి శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రమంతా ఎటువంటి ఫలితం ఉన్నా శేరిలింగంపల్లిలో మాత్రం నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆధరించారని అన్నారు. అభివృద్ధిలో, సంక్షేమంలో కలిసి నడుద్దామని ఆశీర్వదించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గతంకంటే ఎక్కువగా మరింతగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, శేరిలింగంపల్లిని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన టార్గెట్ అని అన్నారు.

**ప్రజాతీర్పును గౌరవిస్తా... ప్రజల కోసం పనిచేస్తా: జగదీశ్వర్‌గౌడ్**

ఎన్నికల్లో గెలుపు,ఓటములు సహజమని, కాంగ్రెస్ పార్టీ మీద, తన మీద నమ్మకం ఉంచి లక్ష పైచీలుకు ఓట్లు వేసిన శేరిలింగంపల్లి ప్రజల కోసం ఎళ్లవేళలా పనిచేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. తనకు ఓటు వేసి ఆశీర్వదించిన నియోజకవర్గం ప్రజలకు, వెంట నడిచిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఫలితం ఏవిధంగా ఉన్నా శేరిలింగంపల్లి ప్రజల కోసమే పనిచేస్తానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి పనిచేస్తానని అన్నారు.

## భారీ విజయం సాధించిన బీఎల్ఆర్‌కు అభినందనలు తెలిపిన కార్పోరేటర్


బిఎల్ఆర్‌కు భారి గజమాల వేసిన కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, డిసెంబర్ 3 ప్రభాతవార్త: ఉప్పల్ ఎమ్మెల్యేగా భారి విజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డిని నాచారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ భారి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ ప్రజా సేవయే లక్ష్యంగా పనిచేస్తున్న బిఎల్ఆర్ గెలుపు కోసం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని వారందరికి కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురపాక అంజన్నతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి భగవద్గీత పోటీలలో ప్రతిభ కనబర్చిన చిన్నారులు కాత్యాయిని, జాహ్నవి

వికారాబాద్,డిసెంబర్ 3, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని సంకల్ప్ విద్యాపీఠం పాఠశాలలో ఆదివారం విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్త పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బంట్వారం మండల కేంద్రానికి చెందిన చిన్నారి పసుపుల కాత్యాయని ప్రాథమిక స్థాయిలో మొదటి బహుమతి సాధించగా, పూర్వ ప్రాథమిక స్థాయిలో చిన్నారి జాహ్నవి ప్రథమ బహుమతి సాదించారు. కళాశాల స్థాయిలో తాండూరు చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి మహేందర్ ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ, జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన వారు, ఉత్తీర్ణత పొందిన వారు ఈ నెలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్త పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్న వయస్సు నుంచే భగవద్గీత శ్లోకాలను కంఠస్తం చేయించడంతో పాటు జీవన విధానంలో అనుసరించేలా చేసి వారిని సన్మార్గంలో పయనించేలా చూడాలన్నారు.

# అంబర్‌పేట నియోజకవర్గంలో అభ్యర్థులకు లభించిన ఓట్లు

హైదరాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గం ఓట్ల లెక్కింపు బర్కత్‌పురలోని రెడ్డి కళాశాలలో జరిగింది. 14 టేబుల్స్, 18 రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు నినర్వహించారు. 1013 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా బిజెపి అభ్యర్థి కృష్ణయాదవ్‌కు 370, కాంగ్రెస్ అభ్యరిన రోహిణ్‌రెడ్డికి 322, బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్‌కు 279 ఓట్లు రాగా నోటాకు 9 ఓట్లు వేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు 1వ రౌండ్‌లో 3842, 2వ రౌండ్‌లో 3939, 3వ రౌండ్‌లో 4869, 4వ రౌండ్‌లో 3821, 5వ రౌండ్‌లో 4271, 6వ రౌండ్‌లో 3354, 7వ రౌండ్‌లో 3698, 8వ రౌండ్‌లో 4759, 9వ రౌండ్‌లో 5751, 10వ రౌండ్‌లో 5474, 11వ రౌండ్‌లో 4896, 12వ రౌండ్‌లో 5115, 13వ రౌండ్‌లో 4495, 14వ రౌండ్‌లో 5624, 15వ రౌండ్‌లో 3810, 16వ రౌండ్‌లో 2918, 17వ రౌండ్‌లో 2984, 18వ రౌండ్‌లో 507, 15,16,17 రౌండ్‌లలో కాలేరు వెంకటేశ్ కంటే బిజెపి అభ్యర్థి సి.కృష్ణయాదవ్ మెజారిటీ సాధించడం గమనార్హం.

**బిజెపి అభ్యర్థి సి.కృష్ణయాదవ్‌కు రౌండ్‌ల వారీగా వచ్చిన ఓట్లు**

1వ రౌండ్‌లో 3357, 2వ రౌండ్‌లో 2508, 3వ రౌండ్‌లో 2705, 4వ రౌండ్‌లో 2523, 5వ రౌండ్‌లో 2957, 6వ రౌండ్‌లో 2966, 7వ రౌండ్‌లో 3072, 8వ రౌండ్‌లో 1792, 9వ రౌండ్‌లో 1674, 10వ రౌండ్‌లో 2004, 11వ రౌండ్‌లో 2351, 12వ రౌండ్‌లో 2196, 13వ రౌండ్‌లో 2660, 14వ రౌండ్‌లో 2896, 15వ రౌండ్‌లో 4796, 16వ రౌండ్‌లో 5120, 17వ రౌండ్‌లో 3513, 18వ రౌండ్‌లో 415 ఓట్లు సాధించారు. కాగా సి.కృష్ణయాదవ్ మూడు రౌండ్‌లలో బిఆర్ఎస్ అభ్యర్థి కంటేన మెజారిటీ సాధించడం గమనార్హం.

**కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిణ్‌రెడ్డికి రౌండ్ల వారిగా వచ్చిన ఓట్లు**

1వ రౌండ్‌లో 1338, 2వ రౌండ్‌లో 1356, 3వ రౌండ్‌లో 1152, 4వ రౌండ్‌లో 906, 5వ రౌండ్‌లో 1161, 6వ రౌండ్‌లో 1169, 7వ రౌండ్‌లో 1099, 8వ రౌండ్‌లో 840, 9వ రౌండ్‌లో 1107, 10వ రౌండ్‌లో 936, 11వ రౌండ్‌లో 928, 12వ రౌండ్‌లో 903, 13వ రౌండ్‌లో 861, 14వ రౌండ్‌లో 1060, 15వ రౌండ్‌లో 816, 16వ రౌండ్‌లో 761, 17వ రౌండ్‌లో 1154, 18వ రౌండ్‌లో 134 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం గమనార్హం.

**కాచిగూడ డివిజన్‌లో ఆధిపత్యం నిలుపుకున్న బిజెపి అభ్యర్థి**

కాగా కాచిగూడ డివిజన్‌లో బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి తమ ఆధిపత్యాన్ని నిలుపుకుంది. బిజెపికి కంచుకోటగా ఉన్న ఈ డివిజన్ సి.కృష్ణయాదవ్‌కు పూర్తి మెజారిటీని అందించింది. 15వ రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కంటే 986 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. ఈ రౌండ్‌లో కృష్ణయాదవ్‌కు 4796 ఓట్లు వచ్చాయి.16వ రౌండ్‌లో 5120 ఓట్లు సాధించిన కృష్ణయాదవ్ బిఆర్ఎస్ అభ్యర్థి కంటే 2202 ఓట్ల అధనంగా వచ్చాయి. 17వ రౌండ్‌లో 3513 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి కంటే 529 ఓట్లు మెజారిటీ రావడం గమనార్హం.

# వికారాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ ఘన విజయం

వికారాబాద్,డిసెంబర్ 3, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ నియోజవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ ఘన విజయం సాదించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు కోసం ఎంతో వ్యూహ రచన చేసినప్పటికి కాంగ్రెస్ హవా ముందు ఆయన వ్యూహం ఫలించలేదు. బీఆర్ఎస్ నేతల అంచనాలకు మించి కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాదించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లు విరిసింది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 30న పూర్తి కావడంతో ఆదివారం పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డులో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. వికారాబాద్ నియోజవర్గానికి వస్తే..మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌పై 12,672 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల కౌటింగ్‌లో మొత్తం 21 రౌండ్‌లు ఓట్ల లెక్కింపు కొనసాగింది. కౌంటింగ్ ప్రారంభం నుంచి మొదటి రౌండ్ మొదలుకుని 7వ రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ పై కేవలం 1000 నుంచి 1500 ఓట్ల ఆదిక్యంలో ఉండటంతో కాస్తా ఉత్కంఠ నెలకొంది.

అనంతరం 8వ రౌండ్ నుంచి మోజార్టీ ఓట్లు పెరగడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేసింది. 21వ రౌండ్‌లో ఓట్ల లెక్కింపుతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ముగిసే సరికి 12,672 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ గెలుపొందారు. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,28,253 ఉండగా, నవంబర్ 30న జరిగిన పోలింగ్‌లో 1,74,296 ఓట్లు పోల్ అయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు 86,478 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌కు 73,806 ఓట్లు వచ్చాయి.

## కాంగ్రెస్ విజయంపై హర్షం... పెద్ద ఎత్తున సంబురాలు



కార్యకర్తలతో కలిసి సంబరాల్లో పాల్గొన్న మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు



మల్‌రెడ్డి విజయంతో సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**హయత్‌నగర్, డిసెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి రావడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై భారీ మెజారిటీతో గెలుపొందడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబురాలు చేసుకున్నారు. బాణాసంచ కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఆయన కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డిల అవినీతి, అక్రమాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా ఉంటూ నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల్లో సైతం అక్రమంగా గెలవాలని చూశారని పోస్టల్ బ్యాలెట్ బాక్సులను తారుమారు చేయాలని యత్నించారని ఆరోపించారు. గత ఎన్నికల్లో సైతం ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంల గోల్‌మాల్ చేశారని విమర్శించారు. ఏదేమైనా అంతిమ విజయం మల్‌రెడ్డి రంగారెడ్డికే దక్కిందన్నారు. రంగారెడ్డి గెలుపుకోసం పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ఓటువేసి గెలిపించిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**ఘనంగా విజయోత్సవ ర్యాలీ....** తుర్కయంజాల్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి పటాకులతో ఘన స్వాగతం పలికారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, టిపిసిసి ఉపాధ్యక్షుడు కొత్త కుర్మ శివకుమార్, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, 10వ వార్డ్ కౌన్సిలర్ మేతరి అనురాధదర్శన్, నాయకులు లీడర్ కోసికే ఐలయ్య, కొత్తకుర్మ యశ్వంత్‌కుమార్, తాటిచెట్టు అశోక్‌గౌడ్, మేతరి దర్శన్, కుంట గోపాల్ రెడ్డి, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో బిఆర్‌ఎస్ అభ్యర్థి బిఎల్‌ఆర్ ఘన విజయం

### కాంగ్రెస్ అభ్యర్థిపై 49429 ఓట్ల మెజార్టీ : ప్రతి రౌండ్‌లోను అధిక్యత



గెలుపొందినట్లు ధృవీకరణ పత్రం అందుకుంటున్న బండారి లక్ష్మారెడ్డి



కార్యకర్తలతో కలిసి సంబరాల్లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ఉప్పల్ అసెంబ్లీ సీటును బిఆర్‌ఎస్ పార్టీ తిరిగి దక్కించుకుంది. ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచి ముందంజలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మొదటి నుంచి అన్ని రౌండ్లలో ఆధిక్యత కనబరిచి చివరి రౌండ్ వరకు కొనసాగించారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన ఎన్నికల కౌంటింగ్‌లో బిఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మొత్తం 21 రౌండ్లలో ఆధిక్యత కనపరిచి విజయం దిశగా ముందుకు సాగారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మొత్తం 1,32,433 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డికి 83004 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయనకు 49429 ఓట్ల మెజారి లభించింది. ఇక మూడో స్థానంలో నిలిచిన బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు 46976 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాప్రా నుంచి మొదలైన కౌంటింగ్ ప్రక్రియలో ఉప్పల్ వరకు వచ్చే సరికి ప్రతి రౌండ్‌లోను అధిక్యత వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏ ఒక్క రౌండ్‌లో కూడా మెజార్టీ సాధించకపోవడం గమనార్హం. ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్ ఎక్కడా కూడా అధిక్యత కనబర్చకపోవడం గమనార్హం. కాప్రా సైనిక్‌పురిలో ఉంటున్న బండారి లక్ష్మారెడ్డి స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటు చేసి పేదలకు తన వంతు సహాయం చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారిని నేను ఉన్నా అంటూ ప్రచారం సాగించారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయనకు టిక్కెట్ దక్కించుకుని భారీ మెజార్టీతో విజయం సాధించారు.

**ఉప్పల్ ప్రజలకు రుణపడి ఉంటా : బండారి లక్ష్మారెడ్డి...** ఉప్పల్ అసెంబ్లీ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని బిఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ కౌంటింగ్ పూర్తయిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరించారని, తను చేసిన సేవలకు ప్రజలు తనకు ప్రజలు గుర్తింపు ఇచ్చారన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల కోసం పనిచేసే వారికి ప్రజలు ఆదరిస్తారని మరోసారి రుజువైందన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## మలక్‌పేట నియోజకవర్గంనుంచి నాలుగవసారి విజయం

### 26,093 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే అహ్మద్ బలాల



విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న అహ్మద్ బలాల ఇన్‌సెట్‌లో అహ్మద్ బలాల

**మలక్‌పేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** మలక్‌పేట నియోజకవర్గం అసెంబ్లీ స్థానం నుండి ఎంఐఎం అభ్యర్థిగా నాలుగవసారి పోటీచేసి అహ్మద్ బలల వరుసగా నాలుగవ సారి విజయం సాధించారు. మలక్‌పేట నియోజకవర్గంలో మొత్తం 3,17,866మంది ఓటర్లు ఉండగా వారిలో 1,31,367 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా మలక్‌పేట నియోజకవర్గంలో 41.32 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని అంబర్‌పేట ఇండోర్ స్టేడియంలో నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. నియోజకవర్గం నుంచి ఎంఐఎం అభ్యర్థిగా అహ్మద్ బలాల,కాంగ్రెస్ అభ్యర్థిగా షేక్ అక్బర్, బిఆర్‌ఎస్ అభ్యర్థిగా తీగల అజిత్‌రెడ్డి, బిజెపి అభ్యర్థిగా సంరెడ్డి సురేందర్‌రెడ్డి, బిఎస్‌పి అభ్యర్థిగా ఎ.రమేష్ తదితరులతో పాటు మొత్తం 27 మంది పోటి చేశారు. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. ఇవిఎంలలో నమోదు అయిన ఓట్ల లెక్కింపు కోసం ప్రతి రౌండ్‌కు 14 టేబుళ్లను ఏర్పాటు చేసి 22 రౌండ్ల వరకు ఓట్లలెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటిరౌండ్ నుంచి ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బలాల ఆధిక్యం కనబరిచారు.22వ రౌండ్ పూర్తి అయ్యేసరికి ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బలాలకు 55609 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి షేక్‌అక్బర్‌కు 29,516, బిజెపి అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డికి 23,535 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డికి 18,583 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థి ఎ.రమేష్‌కు 453 ఓట్లు వచ్చాయి. ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బలాల తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్‌పై 26,093 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మలక్‌పేట నియోజకవర్గంనుంచి నాలుగవసారి ఎమ్మెల్యేగా అహ్మద్ బలల విజయం సాధించారు. నియోజకవర్గాల పునర్విభజనలో నూతన నియోజకవర్గంగా మలక్‌పేట నియోజకవర్గం ఏర్పడింది. 2009, 2011, 2018లలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎంఐఎం అభ్యర్థిగా పోటి చేసిన అహ్మద్ బాలల వరుసగా మూడు సార్లు విజయం సాధించి.. హ్యాట్రిక్ సాధించారు. 2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నాలుగవసారి ఎంఐఎం అభ్యర్థిగా పోటిచేసిన అహ్మద్ బలల వరసగా నాలుగవసారి విజయం సాధించారు. తన విజయం మలక్‌పేట నియోజకవర్గ ప్రజల విజయమని అహ్మద్ బలాల పేర్కొన్నారు.

## మల్కాజిగిరి ప్రజలు ఆశీర్వదించారు- అభివృద్ధి చేస్తా..

### మార్పు కోరుకున్న మల్కాజిగిరి ప్రజలు.. : బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఎన్నిక ధృవీకరణ పత్రం అందుకున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య హోరా హోరీ పోటీ జరిగింది. ముగ్గురు అభ్యర్థుల ఒకరికి మించి ఒకరు తమదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోయారు. చివరికి బి.ఆర్.ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించారు. గత ఐదు సంవత్సరాల నుండి అధికార పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి క్షేత్రస్థాయిలో పనిచేయడం జరిగింది. ఎన్నికల సమయంలో తన కుమారుడికి సైతం సీటు కావాలని కోరగా అధిష్టానం దానికి తిరస్కరించడంతో కుమారుడు మైనంపల్లి రోహిత్‌లో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. బి.ఆర్.ఎస్ అధిష్టానం మాత్రం మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డికి కేటాయించడంతో మల్కాజిగిరిలో ఇద్దరి మధ్య ఢీ అంటే ఢీగా మారింది. మైనంపల్లిని ఓడించాలంటే సర్వశక్తులు పెట్టాలని భావించిన సమయంలో మైనంపల్లికి స్థానికంగా కొంద మంది కార్పొరేటర్లు, నాయకులతో వ్యతిరేకత మొదలైంది, దీంతో కొంతమంది నాయకుల మద్దతు మర్రి రాజశేఖర్ రెడ్డికి లభించింది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించిన నందికంటి శ్రీధర్‌కు చుక్కెదురవ్వడంతో అతను సైతం బి.ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరిగింది. దీంతో మర్రికి మద్దతు భారీగా పెరిగిపోయంది. ఇదే సయంలో బీజెపి నుండి ఎంతోమంది సీనియర్ నాయకులు సీటు కోసం పోటీ పడిన చివరికి మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామ్‌చందర్ రావు దక్కింది. దీంతో మర్రి రాజశేఖర్‌రెడ్డికి విజయం దాదాపు ఖరారైపోయిందని నాయకులు ఆనందం వ్యక్తం చేసారు. అనుకున్న విధంగా మల్కాజిగిరి ప్రజలు మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మొదటి స్థానంలో ఉంచారు. రెండవ స్థానంలో మైనంపల్లి హన్మంత్‌రావు, బీజెపి అభ్యర్థి ఎన్. రామ్‌చందర్ రావు మూడవ స్థానం అందించారు.

**ఒకసారి ఎమ్మెల్యే అయిన వ్యక్తిని మరోసారి ఆదరించని మల్కాజిగిరి ప్రజలు..** మల్కాజిగిరి నియోకజవర్గ ప్రజలు ఒక్కసారి ఎమ్మెల్యే అయిన వ్యక్తిని మరో సారి ఆదరించరని మర్రి గెలుపుతో స్పష్టమైంది. గతంలో కంటోన్మెంట్ నియోజకవర్గంగా ఉన్న సమయంలో దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్నకు మల్కాజిగిరి ప్రజలు మూడుసార్లు ఎమ్మెల్యేగా ఆదరించారు. 2009లో డీలిమిటేషన్‌లో భాగంగా కంటోన్మెంట్‌నుండి మల్కాజిగిరి నూతన నియోజకవర్గంగా ఏర్పడింది. అనంతరం 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల రాజేందర్‌ను ప్రజలు గెలిపించారు. 2014ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి చింతల కనకారెడ్డికి పట్టం కట్టారు. 2018లో మైనంపల్లి హన్మంత్‌రావు బిఆర్‌ఎస్ నుండి పోటీ చేసి 75వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. ప్రస్తుతం 2023లో జరిగిన ఎన్నికల్లో సైతం బిఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించారు. ఈ విధంగా మల్కాజిగిరి ప్రజలు ఒక్కసారి ముద్దు- రెండవ సారి వద్దంటూ మల్కాజిగిరి ప్రజలు తమదైన రీతిలో అభ్యర్థులను గెలిపిస్తున్నారు. మైనంపల్లి హన్మంత్‌రావు తామ క్యాడర్‌లోని వారికి కనీస అవసరాలకు సైతం డబ్బు ఇవ్వకపోవండతో ఓటమికి గురైనట్లు పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ముక్కుసూటిగా పోయేతత్వం, నియోజకవర్గ ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి వాటిని పరిష్కరించే మనసున్న వ్యక్తి అయినప్పటికి మల్కాజిగిరి ప్రజలు మాత్రం ఐదేళ్లకొక్కసారి కొత్తవారికి పట్టం కట్టాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా మల్కాజిగిరి ప్రజల తీర్పు చివరికి బి.ఆర్.ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి దక్కింది.

## ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు బలమిచ్చారు

### ఎల్‌బినగర్‌ను అగ్రగామిగా నిలబెడతాం - విజయోత్సవంతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



విజయోత్సాహంతో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికలలో ఓడించడానికి ప్రతిపక్ష పార్టీల నాయకులు అనేక కుట్రలు చేసినప్పటికీ ప్రజలు నాకు బలాన్ని ఇచ్చి గెలిపించారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలలో ఘనవిజయం సాధించిన సందర్భంగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షలు వ్యక్తిగతంగా దూషిస్తూ తనపై అసత్య ప్రచారాలు చేశారని అయినప్పటికీ ఎల్బీనగర్ ప్రజలు తనను విమర్శించిన వారికి ఓటుతో గుణపాఠం చెప్పారని అన్నారు. ఎన్నికలలో వచ్చిన ఫలితాలు ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు అంకితం చేస్తున్నామన్నారు. తన విజయం కోసం అహర్నిశలు కష్టపడిన పార్టీ నాయకులు కార్యకర్తలకు తనను గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఎల్బీనగర్‌లో మరింత బాధ్యతతో సేవలు అందిస్తామన్నారు. ఎల్బీనగర్లో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు తనపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఏం చేస్తామనే విషయాన్ని మాత్రం చెప్పలేదు అన్నారు. కేవలం తనపై ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుందామని చూసిన వారికి ఎల్బీనగర్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎల్బీనగర్ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస రావు, పలువురు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ప్రతి రౌండ్‌లోను ముందంజ...** ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి 22 వేల మెజారిటీతో విజయం సాధించారని ఎన్నికల అధికారులు తెలిపారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. మొదటి రౌండులో బిఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి 5351ఓట్లతో బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డిపై ఆధిక్యతను సాధించుకుంటూ వచ్చిన సుదీర్‌రెడ్డి 21 రౌండ్లో కూడా తన ఆధిక్యతను కొనసాగించారు. మొదటినుంచి కూడా బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు తమ ఆదిక్యతను ప్రదర్శించలేకపోయారు. ప్రతి రౌండ్లో సుధీర్‌రెడ్డి 500 నుంచి 1000కిపైగా ఓట్లతో ఆధిక్యతను నిలబెట్టుకున్నారు. అయితే బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రం ద్వితీయ స్థానం కోసం పోటీ పడాల్సి వచ్చింది. ఓట్ల లెక్కింపులో బిఆర్‌ఎస్ విజయం సాధించగా బిజెపి ద్వితీయ స్థానం, కాంగ్రెస్ తృతీయ స్థానంలో నిలిచింది. బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి 1,11,197 ఓట్లు రాగా, బీజేపీ పార్టీ అభ్యర్థి సామ రంగారెడ్డికి 88,883 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కిగౌడ్ 83,157 ఓట్లు పడ్డాయి. సుమారు 22వేల మెజారిటీతో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్‌రెడ్డి విజయం సాధించినట్లు ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. రాత్రి 10 గంటల వరకు వచ్చిన వివరాలు ఆమె వెల్లడించారు. అయితే పూర్తిస్థాయిలో ఓటింగ్ శాతం వివరాలు వెల్లడించవలసి సమయం పడుతుందని తెలిపారు.

**సుధీర్‌రెడ్డి గెలుపుపై హర్షం...** ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గెలుపొందడంతో పార్టీ శ్రేణులు పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్‌సాగర్ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు చేసుకున్నారు. నాయకులు, కార్యకర్తలు బాణాసంచ కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఎల్.బి.నగర్‌లో మొట్టమొదటి సారిగా గులాబీ జెండా ఎగరడానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు భాస్కర్‌సాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో సబితారెడ్డి ఘన విజయం

### బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌పై 26,320 ఓట్ల భారీ ఆధిక్యత



ఎన్నిక ధృవీకరణ పత్రం అందుకుంటున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఘన విజయం సాధించారు. ఆమె తన సమీప ప్రత్యర్థి అయిన బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌పై 26,320 ఓట్ల భారీ ఆధిక్యతతో గెలుపొందారు. పోలైన మొత్తం ఓట్లలో సబితా ఇంద్రారెడ్డికి అత్యధికంగా 1,25,416 ఓట్లు రాగా అందెల శ్రీరాములు యాదవ్‌కు 99,096 ఓట్లు వచ్చాయి. ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మూడవ స్థానంలో నిలిచారు. ఆయనకు 70,515 ఓట్లు వచ్చాయి. ఇక పోతే బిఎస్‌పి అభ్యర్థిగా ఈ ఎన్నికల్లో పోటీ చేసిన కొత్త మనోహర్‌రెడ్డి ఏ మాత్రం ప్రభావం చూపలేక పోయారు. ఆయనకు కేవలం 2697 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. మహేశ్వరం నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఇబ్రహీంపట్నం మండలంలోని మంగళ్‌పల్లిలోనున్న సివిఆర్ కాలేజీలో జరిగింది. రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్ స్వీయ పర్యవేక్షణలో భారీ బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపును నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ రౌండ్‌తో కలిపి మొత్తం 21 రౌండ్లవారీగా ఓట్ల లెక్కింపు జరిపారు.

**పోస్టల్ బ్యాలెట్‌లో సత్తా చాటిన బిజెపి...**పోస్టల్ బ్యాలెట్‌లో బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఆధిక్యత సాధించారు. ఇరవై ఒక్క రౌండ్ కింద పరిగణించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో బిజెపికి 1,168 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి 1,126 ఓట్లు దక్కాయి. ఇక పోతే ఈ ఎన్నిక విజేత సబితా ఇంద్రారెడ్డికి వారిద్దరి కంటే తక్కువగా 825 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. బిఎస్‌పి అభ ్యర్థి కొత్త మనోహర్ రెడ్డికి కేవలం 70 ఓట్లు లభించాయి. ఓట్ల లెక్కింపులో మొత్తం రౌండ్లు పూర్తి అయ్యేసరికి నోటా ఓట్లు ( ఏ అభ్యర్థికి వేయనివి) 2051 గా తేలింది.

**పోస్టల్ బ్యాలెట్‌లో సత్తా చాటిన బిజెపి...** పోస్టల్ బ్యాలెట్‌లో బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఆధిక్యత సాధించారు. ఇరవై ఒక్క రౌండ్ కింద పరిగణించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో బిజెపికి 1,168 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి 1,126 ఓట్లు దక్కాయి. ఇక పోతే ఈ ఎన్నిక విజేత సబితా ఇంద్రారెడ్డికి వారిద్దరి కంటే తక్కువగా 825ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. బిఎస్‌పి అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డికి కేవలం 70 ఓట్లు లభించాయి. ఓట్ల లెక్కింపులో మొత్తం రౌండ్లు పూర్తి అయ్యేసరికి నోటా ఓట్లు ( ఏ అభ్యర్థికి వేయనివి) 2051 గా తేలింది.

**ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటా: సబితా ఇంద్రారెడ్డి...** తనపై నమ్మకంతో మహేశ్వరం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని ఈ ఎన్నికలో కాంగ్రెస్ ప్రభంజనంలోనూ బిఆర్‌ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఆమె ఆదివారం సాయంత్రం జడ్పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితాహరినాథ్‌రెడ్డితో కలిసి మంగళ్‌పల్లిలోని కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తన కుమారులు పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డిలతో కలిసి కౌంటింగ్ హాల్లో నియోజకవర్గ ఎన్నికల అధికారి అయిన కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్ చేతుల మీదుగా ఎన్నిక ధృవీకరణ పత్రం అందుకున్నారు. అనంతరం కౌంటింగ్ కేంద్రం ఆవరణలో ఆమె మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తానని వెల్లడించారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో పని చేసి అభ్యర్థిగా పోటీ చేసిన తాను విజయం సాధించానని ఆమె పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తన విజయానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జడ్పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డిలకు, నియోజకవర్గంలోని బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తన గెలుపుకోసం క్షేత్రస్థాయి నుండి పై స్థాయి వరకు పని చేసిన వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## ఎల్‌బినగర్ నియోజకవర్గంలో మొదటిసారిగా కారు జోరు

### భారీ మెజారిటీతో సుధీర్‌రెడ్డి ఘన విజయం

### వికసించని కమలం కలసిరాని హస్తవాసి



**ఎల్‌బినగర్,డిసెంబర్ 3 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గంలో మొదటి సారిగా కారు స్పీడును పెంచింది. కమలం వికసించలేదు. అస్తవాసి కలిసి రాలేదు. రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకున్నప్పటికీ ఎల్‌బినగర్‌లో మాత్రం ప్రజలు భిన్నమైన తీర్పునిచ్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన 3 ఎన్నికలలో రెండుసార్లు కారు వెనకంజలో నిలవగా మొదటిసారిగా ఘనవిజయం సాధించింది. నియోజకవర్గంలో చుట్టుపక్కల జిల్లా వాసులతో పాటు సెటిలర్లు ఎక్కువగా ఉండడంతో గత రెండు ఎన్నికలలో టిఆర్‌ఎస్ పార్టీ ఓటమి చెందింది. కాగా తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మూడోసారి ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు విభిన్నమైన తీర్పును ఇస్తూ బిఆర్‌ఎస్ పార్టీని గెలిపించారు. బిజెపి రెండవ స్థానంలో నిలవగా కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానానికి పరిమితం అయింది. కాంగ్రెస్, టిడిపి ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్న ఎల్బీనగర్ ప్రాంతంలో మొదటిసారిగా సెటిలర్లు కూడా కారు వైపు మొగ్గు చూపడంతో బిఆర్‌ఎస్ అభ్యర్థి గణ విజయం సాధించారు. టిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి 20వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించగా, బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చేసిన మధుయాష్కిగౌడ్ 3వ స్థానానికి పరిమితమయ్యారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ప్రజలు మరోసారి పట్టం కట్టారని పలువురు విశ్లేషకులు అంటున్నారు. కాంగ్రెస్, బిజెపి బాగా పోటీ ఇవ్వడం కూడ టిఆర్‌ఎస్ అభ్యర్థికి కలిసి వచ్చిందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## సబితా ఇంద్రారెడ్డి గెలుపుపై బిఆర్‌ఎస్‌లో హర్షాతిరేకాలు.. నాయకుల సంబరాలు

**సరూర్‌నగర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనంలోనూ మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఘన విజయం సాధించడంపై పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కౌంటింగ్ హాల్ ఆవరణలోనే సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా తల్లి విజయం కోసం తీవ్రంగా కృషి చేసి బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశనం చేసిన బిఆర్‌ఎస్ జాతీయ మీడియా అధికార ప్రతినిధి పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డిని అదే విధంగా ఆయన సోదరుడు పట్లోళ్ళ కౌశిక్‌రెడ్డిని యువ నాయకులు అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ సోషల్ మీడియా నాయకులు కాట్రగడ్డ వాసుబాబు ఏకంగా కార్తీక్‌రెడ్డిని భుజాలపై మోసి ఆనందం వ్యక్తం చేశారు.

## ఉప్పల్‌లో బిఆర్‌ఎస్ ప్రభంజనం.. చిత్తుగా ఓడిపోయిన నేతలు

**ఉప్పల్, డిసెంబరు 3 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బిఆర్‌ఎస్ నేతలు, కార్పొరేటర్లు, ఇతర నాయకులతో కలిసి భారీ ర్యాలీతో సత్కరించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు తాను చేస్తున్న సేవలను గుర్తించారని, తన సేవలు విజయం వైపు నడిపించాయని ఆయన పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు కీసర నుంచి ఉప్పల్ వరకు ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం కాప్రాలోని ఆయన కుటుంబ సభ్యులను కలుసుకుని ఆనందం పంచుకున్నారు. తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణ పడి ఉంటానని తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. కాగా ఎన్నికల ఫలితాల్లో మొదటి రౌండ్‌లోనే 2వేల ఓట్ల అధిక్యత కనబర్చిన బండారి లక్ష్మారెడ్డి 21వ రౌండ్లు పూర్తయ్యే వరకు కూడా తన అధిక్యత కనబర్చడం గమనార్హం.

**ఉప్పల్ అసెంబ్లీలో నోటాకు ఓట్లు:**

ఉప్పల్ నియోజకవర్గంలో నోటాకు కూడా ఓట్లు పడ్డాయి. మొత్తం 32 మంది అభ్యర్థులు పోటీ చేయగా నోటాకు కూడా ప్రజలు ఓట్లు వేశారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మొత్తం 1,32,433 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డికి 83004 ఓట్ల వచ్చాయి. దీంతో ఆయనకు 49429 ఓట్ల మెజారి ట లభించింది. ఇక మూడో స్థానంలో నిలిచిన బిజెపి అభ్యర్థి ఎనీ వ్యఎస్ఎస్ ప్రభాకర్‌కు 46976 ఓట్లు మాత్రమే వచ్చాయి. మిగతా స్వతంత్ర్య అభ్యర్థులతోపాటు, పార్టీల నేతలు కూడా నోటా కంటే తక్కువ ఓట్లు సాధించుకోవడం గమనార్హం.

### కాంగ్రెస్ విజయంపై బాలాపూర్‌లో సంబరాలు



బాలాపూర్‌లో విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న యెల్మేటి తదితరులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగించడంపై మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్, మల్లాపూర్‌లలో టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి విజయయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం బి-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి బంగారు సత్యనారాయణ, జల్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అహ్మద్ బామ్, పార్టీ నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, జంపయ్య, బాలు నాయక్, సాదిక్, జంగయ్య, సతీష్‌గౌడ్, భాస్కర్, శ్రీనివాస్, మహేందర్, ఆంజనేయులు, శ్రీధర్, చారి, శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.